నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 9 నవంబర్ 2025 13 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి



# రైతన్న ఆందోళన

## - వాన దెబ్బకు నేలవాలిన వరి
## - చైన్ హార్వెస్టర్ కిరాయిల మోత

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని రైతులు వానకాలం మొదటి నుంచి తుఫానులు, అకాల వర్షాలు, వరుస నష్టాలతో అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారి ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అష్టకష్టాలు పడి సాగు చేసిన వరి పంటలు కోత దశకు రాగానే భారీ



వర్షాలతో నేలవాలిపోయాయి. ఎండ తగల్లేక పొలాలు బురద మయంగా మారి, యంత్రాలతో కోతలు వేయడం కష్టంగా మారింది. పొలాల్లోకి వెళ్లే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా టైర్ హార్వెస్టర్లతో కోత వేయడమే పద్ధతి అయినా, ఈసారి తడి నేలల్లో అవి పని చేయడం (మిగతా 2లో)

# కూల్చిన ఆలయాలన్నింటిని 48 గంటల గడువులోపు పునః నిర్మించాలి

## - లేకపోతే అదే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదుల్ని కూల్చివేయాల్సి వస్తుంది
## - గోదావరిఖనిలో మైసమ్మ ఆలయాల కూల్చివేతపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం
## - బెడిసికొట్టిన కూల్చివేతల వ్యవహారం

**సూర్య-గోదావరిఖని:**

2లో







# ప్రజా జీవితంపై బురద జల్లే ప్రయత్నం

## - నిరాధార ఆరోపణలు చేయటం మానుకోవాలి
## - 100 కోట్ల భూ కబ్జా మాజీ మంత్రికి, మాజీ చైర్పర్సన్‌కు అన్ని విషయాలు తెలుసు
## ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

తన జీవితం తెరిచిన పుస్తకం అని, ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం కావడంలో తాను, తన కుటుంబం ఎన్నడూ మద్దతు తెలుపలేదని, అవసరమూ లేదని ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంచాల కృష్ణ తో పాటు పలువురు 100 కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు వార్తలు వెలువడుతున్న క్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు బోగ శ్రావణి శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్‌పై పలు సంచలన ఆరోపణలు చేసిన విషయం (మిగతా 2లో)



# నిరుపయోగంగా క్రీడా మైదానాలు

## - మైదానాలలో సదుపాయాల కొరత
## - క్రీడలపై మక్కువ చూపని విద్యార్థులు
## - వరి వడ్లు ఆరబోయడానికి వినియోగం

**సూర్య ముస్తాబాద్**

8లో



కొనుగోలు కేంద్రాల్లోనే

# ధాన్యంకు మద్దతు ధర

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
## - బాలానగర్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం పరిశీలన

**సూర్య వేములవాడ**

రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా (మిగతా 2లో)



### కూల్చిన ఆలయాలన్నింటినీ

# 48 గంటల గడువులో పున:నిర్మించాలి

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని 46 దారి మైసమ్మ, దుర్గామాత, ఎల్లమ్మ గుళ్ళు ను మూడు రోజుల క్రితం ఇక్కడి బల్దియా అధికారులు కూల్చిన ఘటన పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్తీక పౌర్ణమి రోజున అర్ధరాత్రి దాటాక నగరంలోని ఎన్టీపీసీ, గోదావరిఖని పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే దారి మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ గుళ్ళు ను నగరపాలక అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ లో భాగంగా కూల్చివేసిన ఘటన మరింత వివాదంగా మారుతుంది. రామగుండం నియోజకవర్గం లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, హిందూ ధార్మిక సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు ఐక్యవేదికగా మారి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, నగరపాలక అధికారులకు వ్యతిరేకంగా ఉద్యమ కార్యచరణకు నడుం బిగించారు. శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జోక్యం చేసుకొని స్వయంగా బల్దియా ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్న జిల్లా కలెక్టర్, కమిషనర్ గా



కొనసాగుతున్న అదనపు కలెక్టర్ కు ఫోన్ చేసి గుళ్ళు కూల్చివేతల ఘటనపై కాస్త గట్టిగా ప్రశ్నించినట్లు సమాచారం. రోడ్డుకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో ఆలయాలను కూల్చివేసిన అధికారులు మసీదులను ఎందుకు కూల్చలేదని మంత్రి ప్రశ్నించినట్లు తెలిసింది. 48 గంటల సమయం ఇస్తున్నాను.. కూల్చివేసిన దారి మైసమ్మ ఆలయాలన్నింటిని పునర్నిర్మించాలని, లేకపోతే దారికి అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయాలని లేకపోతే తానే గోదావరిఖని ప్రాంతానికి వచ్చి, దగ్గరుండి మసీదులన్నింటినీ కూల్చి వేస్తామని హెచ్చరించారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ అయిన వెంటనే తాను గోదావరిఖని కి వస్తానని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా అధికారులందరిని ప్రజల ముందు నిలబెడతానని బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. నవంబర్ 11వ తేదీ తర్వాత జరగబోయే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. దీంతో గుళ్ళు కూల్చివేత వ్యవహారం చిలికిచిలికి గాలివానగా మారి ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పెద్దలను ఇరుకునపెట్టే విధంగా మారింది. ఇక్కడ అభివృద్ధి పేరిట జరుగుతున్న అక్రమ నిర్మాణాల తొలగింపు, రోడ్ల వెడల్పులు భాగంగా కూల్చివేతల సందర్భంగా ప్రజల నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురు కాలేదు. కానీ హిందువుల మనోభావాలకు సంబంధించిన గుళ్ళు కూల్చివేయడంతో ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో అధికారుల వ్యూహం బెడిసి కొట్టింది. ఇదిలా ఉండగా గుళ్ళు కూల్చివేత అంశానికి సంబంధించి తమకేమీ సంబంధం లేదని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు చెపుతుండగా ఇదే మాట నిజమైతే ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ గుడి లోకి వెళ్ళి ప్రమాణం చేస్తారా అని హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేయడం కొసమెరుపు.

# ప్రజా జీవితంపై బురద జల్లే ప్రయత్నం

**(మొదటి పేజి తరువాయి)**

తెలిసిందే. ఈ క్రమంలో శనివారం ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించి శ్రావణి ఆరోపణలను తిప్పి కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను కేవలం ఏడు సంవత్సరాలుగా మాత్రమే ఎమ్మెల్యేగా ఉన్నానని తనకంటే ముందు 70 సంవత్సరాల నుండి అనేకమంది నాయకులు ఎమ్మెల్యేగా పనిచేశారన్నారు. ఈ భూ అక్రమాల వెనుక తన ప్రమేయం, మద్దతు కానీ లేవని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. 73ఏండ్ల క్రితం జరిగిన విషయాన్ని 7 ఏండ్ల క్రితం ఎమ్మెల్యే అయిన తన పై మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి ఆరోపణలు అర్థరహితం ఆది ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. జగిత్యాలలో తనకు అన్ని వర్గాల వారు, వ్యాపారవేత్తలు స్నేహితులుగా ఉన్నారనీ,ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం కావడంలో తన మద్దతు ఎప్పటికీ ఉండదన్నారు. తనపై ఆరోపణలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి వివాదాస్పద కాంప్లెక్స్ లో వ్యాపార ప్రారంభానికి వెళ్ళినప్పుడు ఈ విషయం తెలియకుండానే వెళ్లారా అంటూ ప్రశ్నించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎంపీ ఎన్నికల ఓట్ల సందర్భంగా ఇదే భూమిపై కబ్జాలో ఉన్న వ్యాపారవేత్త మంచాల కృష్ణ ఇంటికి వెళ్ళి అల్పాహారం చేసిన విషయం మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. ఆరోపణలు చేసే ముందు ఆలోచించి మాట్లాడాలని తనపై చేసిన అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండించారు ఎమ్మెల్యే. తన ఎదుగుదలను ఓర్వలేకనేబురద జల్లే ప్రయత్నం చేయడం వల్లనే బురద కడుక్కోవడానికి ప్రజలకు అన్ని విషయాలు తెలియాలని ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందన్నారు. ఏ విషయం లో నైనా, ఎప్పుడైనా మీడియా ప్రతినిధులకు వివరణ ఇస్తానని, అసత్య ప్రచారాలు,వార్తలు రాయవద్దని కోరారు.అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద బ్యాంక్ లోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు సేకరించి జగిత్యాల కు అత్యధికంగా 50 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని,ఆర్మూరు 18.70 కోట్లు, బోధన్ 18.70 కోట్లు నిజామాబాద్ కు 32 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ మొత్తం నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రాలకు అప్పు గా వచ్చిందనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7 ఏండ్ల లో తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు.నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రం జగిత్యాల కు 50 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వం నిధులు 12 కోట్లు మొత్తం గా 62.50 లక్షల కోట్లు,రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు చేయటం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని చెప్పడం వారి అవగాహన లోపానికి నిదర్శనమని,జగిత్యాల అభివృద్ధి కి ముఖ్యమంత్రితో కలిసి పని చేస్తున్నానని అందుకనే తన కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను పెట్టడం జరిగిందన్నారు.ప్రజల డబ్బు ప్రజలకు అందించే విదంగా కృషి చేయటం ప్రజా ప్రతినిధులు బాధ్యత అని, నిధులు తెస్తే ఓర్వలేకనే జగిత్యాల అభివృద్ధికి అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారనీ విమర్శించారు.కేంద్రీయ విద్యాలయం..జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు, రోళ్ళవాగు పర్యావరణ అనుమతులు పరిష్కారం తదితరప్రతిపాదనలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం తన బాధ్యత అన్నారు.యావర్ రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయే వారికి నష్ట పరిహారం చెల్లించి యావర్ రోడ్డు విస్తరణ చేయటం తన ప్రధాన లక్ష్యం అని ,పట్టణాన్ని ప్రణాళిక బద్దంగా,జగిత్యాల నియోజకవర్గాని సమగ్రంగా అభివృద్ధి చేస్తానన్నారు.138 సర్వే నంబర్ భూమిలో ఉన్న కృష్ణ పెట్రోల్ బంక్,బాలకృష్ణ బార్, స్వాగత్ బార్ లు ఇతర వ్యాపార సముదాయాలు జగిత్యాల మున్సిపల్ భూమికి సంబంధించి చట్ట విరుద్ధం గా ఉన్నట్లయితే అట్టి సముదాయాల పై తగుచర్యలు తీసుకుని స్వాధీనపరుచుకోవాలనిజిల్లా కలెక్టర్ ని కోరుతూ ఎమ్మెల్యే రేఖ రాశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్, బాలే శంకర్, క్యాదసు నాగయ్యా, చెట్పల్లి సుధాకర్, ముస్కు నారాయణ రెడ్డి, కుసరి అనిల్, దుమాల రాజ్ కుమార్, బద్దం జగన్, పంబల రాము, శ్రీనివాస్, తిరుమలయ్య బోడ్ల జగదీష్, అహమ్మద్, కోరే గంగమల్లు, రామ్మోహన్ రావు, గుర్రం రాము, క్యాదసు నవీన్, కూతురు శేఖర్, అరుముల్ల పవన్, దాసరి ప్రవీణ్, పోతునుక మహేష్, లవంగ రాజేందర్, రామకృష్ణ రెడ్డి, శరత్ రావు, రంగు మహేష్, శ్రీరామ్ భిక్షపతి, ప్రవీణ్ రావు, గౌస్, వంశీబాబు, గంగాధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, శంకరపట్నం:**

శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కార్యకర్తలు ఒకరికి ఒకరు కేక్ తినిపించుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి దీర్ఘాయుష్మాన్‌గా ఉండి రాష్ట్ర అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతన్న ఆందోళన

**(మొదటి పేజి తరువాయి)**

లేదు. దీంతో రైతులు చైన్ హార్వెస్టర్లను ఆశ్రయిస్తున్నారు. అయితే వీటి కిరాయిలు గణనీయంగా పెరిగి భారంగా మారాయి. టైర్ మిషన్ గంటకు రూ. 2800 కాగా, చైన్ హార్వెస్టర్లు రూ. 3500 - 4000 వరకు వసూలు చేస్తున్నారు. ఒక్క ఎకరా కోయడానికి రెండు గంటల సమయం పట్టడంతో రైతులు ఎకరాకు రూ. 7000 వరకు ఖర్చు చేస్తున్నారు. ఇది టైర్ మిషన్ కంటే సుమారు రూ. 1400 అదనం. ఈ పరిస్థితి కొనసాగితే రేట్లు మరింత పెరిగే అవకాశముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఒక సమస్యగా పశుగ్రాసం కొరత తలెత్తింది. బురదగా మారిన పొలాల్లో చైన్ మిషన్ వెనుకకు ముందుకు తిరుగుతూ పంట గడ్డిని పూర్తిగా నూరిపోస్తోంది. ఫలితంగా గడ్డి పూర్తిగా బురదలో కలిసిపోవడంతో పశువులకు ఆహారం దొరకడం లేదు. మొత్తంగా వర్షాలు, బురద, యంత్రాల కొరతతో శంకరపట్నం అన్నదాతలు తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యంకు మద్దతు ధర

**(మొదటి పేజి తరువాయి)**

పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు, స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.



## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక:**

వీణవంక మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినంను పురస్కరించుకొని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి విద్యార్థి రాజకీయాల నుంచి ముఖ్యమంత్రి వరకు, జెడ్పిటిసి గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపి గా, నేడు ముఖ్యమంత్రిగా అంచెలంచెలుగా ఎదిగిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. మన రాష్ట్రానికి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తున్న మా ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకిచ్చిన ఆరు హామీలు మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లకే వంట గ్యాస్, రైతు భరోసా, బోనస్, ఏకకాలంలో 2 లక్షల లోపు రుణమాఫీ, గృహ జ్యోతి ద్వారా 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, ఫీ రీయింబర్స్ మెంట్స్, సన్న బియ్యం, రేషన్ కార్డులు ఇస్తూ గొప్ప పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికి దక్కిందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారై ఉన్నప్పటికి ఎస్సి లకు ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య వర్గీకరణ చట్టం చేసి అమలు చేస్తున్నారని అన్నారు. బిసిలకు 42 శాతం శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అది స్థానిక సంస్థలలో, విద్యలో, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, శాసన సభలో బిల్లు పెట్టి, ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో ముఖ్యమంత్రి కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, డైరెక్టర్ రషీద్, దేవాలయ ధర్మకర్త మధుకర్ రెడ్డి, ఐలయ్య యాదవ్, ఎల్లారెడ్డి, వీరయ్య, నల్ల కొండల్ రెడ్డి, పైడి కుమార్, హరీష్ రెడ్డి, బిక్షపతి, జైపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 9 నవంబర్ 2025



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కోనరావుపేట**

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కోనరావుపేట మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ ఆధ్వర్యంలో,నిమ్మపల్లిలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు ఇవన్నీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పుకు సంకేతాలని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే



సంక్షేమ పాలన రాష్ట్రంలో అమలవుతోందని తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అర్హులైన పేదవారికి అందే విధంగా చూడాలన్నారు. ప్రపంచ దేశాల్లో తెలంగాణ అభివృద్ధి చెందేందుకు సీఎం ఎంతో కృషిచేస్తున్నారని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, లింబయ్య, అజీమ్ పాషా, వాల్యా నాయక్,ప్యాక్స్ డైరెక్టర్ కరెడ్ల రమేష్ రెడ్డి, లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు భానోతు నరేష్ నాయక్, నాయకులు రాస రవీందర్ రెడ్డి, కాశీ, మల్లేశం, మంగిలిపెల్లి శంకర్,పేంతల శ్రీనివాస్, దర్ర రవి, అవధూత శ్రీధర్, సదానందం, నాగండ్ల భూమేష్, లవన్ కుమార్, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



### ఈనెల 11న"గాలిపల్లి"లో

# జూనియర్ బాల బాలికల కబడ్డీ క్రీడాకారుల ఏంపిక పోటీలు

**- డిసెంబర్‌లో మహబూబ్ నగర్‌లో రాష్ట్ర స్థాయికీ ఎంపిక**

**సూర్య, ఇల్లంతకుంట**

ఈ నెల 11న (మంగళవారం) ఇల్లంతకుంట మండలం గాలిపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ & సెలెక్షన్స్ నిర్వహించబడునున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముస్కు మల్లారెడ్డి, సింగరపు తిరుపతిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో పాల్గొనే క్రీడాకారులు తేదీ 2006 సంవత్సరం జనవరి 18 తర్వాత జన్మించిన వారై ఉండాలని,బాలికల 65 kg - 75 kg లోపు బరువు దాటకుండా ఉండాలన్నారు.బాలబాలికలు ఒరిజినల్ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకువచ్చుకోవాలన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచినవారు డిసెంబర్ నెలలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఏంపిక కాబడుతారని వివరించారు. వివరాలకు గాలిపల్లి హై స్కూల్ పిఇటి సాన బాబు, రహీం ఖాన్ పేట మోడల్ స్కూల్ పిఇటి మామిడి శ్రీనివాస్,ఈ తరం యూత్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఏంద్ర సాయి గణేష్‌ల 9440350422, 9966374646, 9381672681 నంబర్లకు సంప్రదించగలరని సూచిస్తూ కోరారు. గాలి పల్లి హై స్కూల్లో క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు,విద్యార్థులకు అన్నీ విధాలా సౌక ర్యాలు కల్పించనున్నట్లు పిఇటి సాన బాబు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**సూర్య, బోయినపల్లి**



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను తడగొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చి కేవలం 17 ఏళ్లలోనే తెలంగాణ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. 2006లో జడ్పీటీసీగా ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 2023 డిసెంబర్ 7న తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. కృషి, కఠోర శ్రమ, ప్రజా నిబద్ధతతో కూడిన ఈ యాత్ర ఆయన పట్టుదల, ఆత్మవిశ్వాసం, ప్రజలపై నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్క నాటి సిఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉయ్యాల నవీన్ గౌడ్

**సూర్య, బోయినపల్లి**



మండలములోని తడగొండ గ్రామములోని శ్రీ దత్త సాయి ఆలయం వద్ద శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మొక్క నాటి జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యూత్ నాయకుడు ఉయ్యాల నవీన్ గౌడ్.. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షల దిశగా ముందుకు సాగుతోంది పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి సెస్ సంస్థ ధీమా

**- రూ.5 లక్షల చెక్కు అందజేసిన సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుపతి**

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన పునిగోటి మనోహర్ రావు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, బాధిత కుటుంబానికి సెస్ సంస్థ ద్వారా రూ.5 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు కాగా శనివారం సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మృతుడి భార్య పునుగోటి సుష్మకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సెస్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ...విద్యుత్ ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు సెస్ సంస్థ అండగా ఉంటుందని అన్నారు. వ్యవసాయం పొలాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెస్ గ్రామ ప్రతినిధులు రఘురాములు గౌడ్, మామిండ్ల అంజయ్య,నాయకులు జలగం అరవింద్ రావు,బిగుళ్ల బాబు,సంపత్ రావ్,ముత్తయ్య,దేవయ్య,వెంకటేశం, సంజీవ్, శ్రీనివాస్,సెస్ఏఈ దివ్య, లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం,సెస్ లైన్ మెన్ శ్రీనివాస్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ పుస్తె మట్టెలు అందజేత

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కరీంనగర్ డైరీ పాడి రైతు జిల్లెల్ల లక్ష్మీ-రమేష్ దంపతుల కూతురు పావని-నరేష్ వివాహానికి కరీంనగర్ డైరీ పాల కేంద్రం ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరీ అధ్యక్షుడు గంట రమేష్, డైరెక్టర్లు గంట శ్రీనివాస్, కొంకటి నర్సింలు, కలకుంట్ల ముత్యంరావు, ప్రధాన కార్యదర్శి కార్తీక్, సలహాదారు గోగురాములు తదితరులు పాల్గొన్నారు.

### కష్టపడి ఆడి ప్రతిభ కనబరిచి...

## గర్ల్స్ క్రికెట్ జట్టుకు బత్తుల అక్షర

**- కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపికైన మల్లారెడ్డిపేట క్రీడాకారిని బత్తుల అక్షర**

**సూర్య, గంభీరావుపేట**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్జిఎఫ్-యూ 19 గర్ల్స్ క్రికెట్ సెలక్షన్‌లో గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ క్రీడాకారిని బత్తుల అక్షర బ్యాటింగ్‌లో ప్రతిభ కనబరిచి శనివారం కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపిక అయింది. 2024 లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ తనకు ఎంతగానో ఉపయోగపడిందని అక్షర తెలిపింది. కరీంనగర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆగం రావు జనరల్ సెక్రెటరీ మురళీధర్ రావు మనోహర్రావు మహేందర్ గౌడ్, అలాగే జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు లింగారెడ్డి కోచ్ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన క్రీడాకారిని జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల స్నేహితులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సిసిఐలో పత్తి రైతులకు షరతులు వద్దు

**- రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి**

**సూర్య, ఇల్లంతకుంట**



సిసిఐలో పత్తి రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. రైతులకు నష్టం చేకూరుస్తున్న కిసాన్ కపాస్ యాప్‌ను తొలగించి పాత పద్ధతిలో కొనుగోళ్లను చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.తేమ శాతాన్ని కూడా కుదింపు చేస్తూ, ప్రైవేట్ వారికి అవకాశం లేకుండా సిసిఐ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సిసిఐ సాకుతో మిల్లర్లు ఇష్టమొచ్చిన రీతిలో రైతులను దగా చేస్తున్నారని ఆరోపించారు.రైతులకు అన్యాయం జరిగితే రైతు సంఘాలు రైతుల పక్షాన పోరాటం చేసేందుకు వెనకాడబోధని తెలుపుతూ హెచ్చరించారు.

## స్నాతకోత్సవ వేడుకల్లో రుద్రంగి యువకుడికి స్వర్ణ పతాకం

**సూర్య, రుద్రంగి**



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన ద్వితీయ స్నాతకోత్సవ వేడుకల్లో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన నారంభట్ల శ్రీచరణ్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, హెచ్సీయు, ఎస్యు యూనివర్సిటీల వైస్ ఛాన్సర్ చేతుల మీదుగా స్వర్ణ పతాకం అందుకున్నారు. వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర సంస్కృత కళాశాలలో 2021-2022 సంవత్సరంలో చదివిన నారంభట్ల శ్రీచరణ్ తెలుగులో సబ్జెక్ట్ అత్యధిక మార్కులు సాధించడంతో స్వర్ణ పతాకం అందుకున్నారు. మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీచరణ్ తెలుగు సబ్జెక్ట్‌లో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా స్వర్ణ పతాకం అందుకోవడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు

**- కేక్ కట్ చేసిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోమిరిశెట్టి తిరుపతి**

**సూర్య, గంభీరావుపేట**



సీఎం రేవంత్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కామారెడ్డి- సిద్దిపేట ప్రధాన రహదారిపై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటలింగం, ఏడబోయిన ప్రభాకర్, గరి గంటి రాజనర్సు, బాలారెడ్డి, మాజీ ఎంపీటీసీ పరుశరాములు, నాయకులు అక్క పెల్లి బాలయ్య, జంగా కాశీరాములు, ఓరగంటి నర్సింలు, గౌరీ శంకర్, రాజశేఖర్‌లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలయ్య కుటుంబానికి
# ఉపాధ్యాయులు, ఎస్టీయూ సంఘం చేయూత

### - ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పెగడపల్లి మండలం నామాపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 26న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణకు హాజరైన సందర్భంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించడం జరిగింది. నిరుపేద నేపథ్యం ఉన్న ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, ఎస్టియు ఉపాధ్యాయ సంఘం తమ వంతు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. మండల ఉపాధ్యాయులు 70 వేయిల రూపాయలు, జిల్లా పరిషత్ నామాపూర్ ఉపాధ్యాయులు 50 వేలు, జిల్లాలోని తెలుగు పండితులు ఒక లక్షా రూపాయలు, తాజాగా స్టేట్ టీచర్స్ యూనియన్ సంఘ సభ్యులు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనందున ఎన్నికల ఎక్స్ గ్రేషియా (పరిహారం) మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్లు మచ్చ శంకర్, రాష్ట్ర కార్యదర్శి సీర్ణంచ రవీందర్, పెగడపెల్లి, ఎండపల్లి మండలాల అధ్యక్షులు అందే కిరణ్ కుమార్, గాలెటీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ప్రవీణ్ ఉన్నారు. మరణించిన ఉపాధ్యాయుడు ఐలయ్యకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల అర్బన్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండ శంకర్, కళ్లేపల్లి దుర్గయ్య,గాజుల రాజేందర్,గాజంగి నందయ్య,కొంద్ర జగన్, రమేష్ రావు, తాటిపర్తి విజయ లక్ష్మీ దేవేందర్ రెడ్డి, అనుమల్ల జయశ్రీ, పుప్పాల అశోక్, చందా రాధాకృష్ణ, పిప్పరి అనిత, బీరం రాజేష్, నేహాల్, మున్నా, మొగిలి, గంగాధర్, ఎలిగేటి నర్సయ్య, చాంద్ పాషా,గుండా మధు, నక్క జీవన్, బొల్లి శేఖర్, శీలం సురేందర్, రజనీకాంత్, జలంధర్, వేణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సి.ఏం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య రాయికల్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు,మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్,గుమ్మడి సంతోష్,రాయికల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు బత్తిని నాగరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బాపురపు రాజీవ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బొదాసు జలపతి,జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ నాయకులు ఏనుగంటి రవి,కుశనపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య,ఎండపల్లి/వెల్గటూర్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి,పండ్లు పంపిణి చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, కోటి లింగాల ఆలయ కమిటీ అధ్యక్షుడు పూదరి రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డీ, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గంద్ర శ్రీకాంత్ రావు, ఆలయ కమిటీ ఛైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోలోజు శ్రీనివాస్, జూపాక ప్రవీణ్, గుమ్ముల వెంకటేష్, లకుమల్ల దేవయ్య, మన్నే జితేందర్, వెలగందుల సంతోష్, వేముల ప్రవీణ్, సంతోష్, హరీష్, ఎనగందుల నరేష్, మేడి మల్లేష్,రాపాక రాయకోటి, ధావుల శశి, కాష శ్రీధర్, కస్తూరి హరి పటేల్ పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య పెగడపల్లి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురక్కంటి సత్తిరెడ్డి, డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, లింగంపల్లి మహేష్ తౌటు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, కడారి తిరుపతి, పూసాల తిరుపతి, అమీరిశెట్టి మల్లారెడ్డి, ముందుగంటి పవన్ రెడ్డి, నీరటి రాజ్ కుమార్, ముంజ మహేష్ గౌడ్, ఐలేని వంశీధర్ రావు, దీకొండ మహేందర్, కట్ల శ్రీనివాస్, పన్నాటి నవీన్ కుమార్, శ్రీనివాస్, సుంకే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో సోనియాగాంధీ గుడి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నాయకులు కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి,మ్యాక లక్ష్మణ్, తోట్ల చంద్రశేఖర్, నాగులపేట సంజీవ్, వీరభతిని ప్రసాద్ తాళ్ల హరినాథ్, నులుగొండ సురేష్, అల్లూరి రాజిరెడ్డి, మంద తిరుపతి సుల్తాన్ సుదర్శన్, సల్మాన్, సొంత ప్రకాష్ రెడ్డి, స్వామి రెడ్డి, ఎండి ఇమామ్, అంజిరెడ్డి, గడి అనిల్, నల్లపు మల్లేశం, మనోజ్ క్రాంతి, కోరే రెడ్డి,జంగిలి హనుమంతు, మల్లయ్య, భోగరాజు, శంషుద్దీన్, మురళి,సాయి,రాజేశం,బాల హనుమాన్లు,వీరభద్ర పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని ఎల్.కే. అద్వానీ జన్మదిన వేడుకలు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తాలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో బిజెపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్.కే. అద్వానీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు బీజేపీ అగ్రనేత, వ్యవస్థాపక సభ్యుడు, భారత మాజీ ఉప ప్రధాని ఎల్ కె అద్వానీ పుట్టిన రోజు కావడంతో అయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, కార్యదర్శి సింగం గంగా ధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమళ్ళు, సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్, నరేందుల శ్రీనివాస్, వేముల దేవరాజం, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బాశెట్టి ప్రభాకర్, గాదాసు భూమన్న, కొత్తకొండ బాలన్న, చిలుక రాజన్న, రాయికల్ రామచంద్రం,ఆర్ఎస్ఎస్ వీరన్న, ఎడుముల వెంకటరెడ్డి సిరిపురం గంగారామ్, మల్యాల గంగాధర్, విటల్ గణపతి, నరేందర్ రాజు, పెద్దన్న పులి శ్రీధర్, కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షుడు గంద్ర ప్రసాద్ రావు, కొండబత్తిని గంగాధర్, నందగిరి నరసయ్య, గట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**సూర్య మేడిపల్లి**

మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో మంగళవారం రోజు అటోను ట్రాక్టర్ ఢీకొట్టగా జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన అటో డ్రైవర్ అను మల్ల గంగాధర్ 55 మృతి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భీమారం మండలం నుండి కొండాపూర్ గ్రామానికి వస్తున్న ఆటోను ధరూర్ గ్రామం నుండి వడ్ల లోడుతో రైస్ మిల్ కు వస్తున్న కుబోట ట్రాక్టర్ నడుపుతున్న రంగు శ్రీనివాస్ అనే వ్యక్తి అజాగ్రత్తగా అతివేగంగా ట్రాక్టర్ను నడిపి ఎదురుగా వస్తున్న అటో ను ముందు భాగంలో గుద్దడం వల్ల తీవ్ర గాయాల పాలైన అటో నడుపుతున్న గంగాధర్ ను మెరుగైన చికిత్స కొరకై కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించారు. గంగాధర్ చికిత్స పొందుతూ శుక్రవారం రోజు మరణించగా మృతిని భార్య మమత శనివారం రోజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి తెలిపారు. మృతునికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. గంగాధర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## సౌదీలో ఇరుక్కుపోయిన నా భర్తను రప్పించండి

**సూర్య పెగడపల్లి**




ఉపాధి కోసం సౌదీకి వలస వెళ్లి అక్కడ ఇరుక్కుపోయిన తన భర్తని ఇంటికి రప్పించండి అంటూ బాధిత మహిళ హైదరాబాదులోని ప్రవాసి ప్రజావాణిలో శనివారం ఎన్ఆర్ఐ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమారెడ్డికి వినతి పత్రం అందజేశారు. మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన బెక్కం శ్రీను ఉపాధి కోసం 2018లో లేబర్ వీసా మీద సౌదీ అరేబియా దేశానికి వెళ్లగా కంపెనీలో జీతం సరిగా లేక బయటకు వచ్చి ఇరుక్కుపోయాడు. ఉపాధి లేక చేతిలో డబ్బులు లేక నానా కష్టాలు అనుభవిస్తున్నాడని, ఇక్కడి నుంచే డబ్బులు పంపిస్తున్నామని, ఉన్న ఊరిలో ఉపాధి కరువై విదేశాలకు వలస వెళ్లిన తమ భర్తకు నెల నెల డబ్బులు పంపే ఆర్థిక స్తోమత తమకు లేదని, సౌదీలో ఇరుకపోయిన తన భర్తను రప్పించాలంటూ తన కూతుర్లతో పాటు గ్రామానికి చెందిన చింతకింది రఘు యువకుడి సాయంతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవతో ప్రవాసి ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. సీఎం ప్రజావాణి ఇన్చార్జ్ చెన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భీమ్ రెడ్డి తెలిపారని బాధిత మహిళ బెక్కం అనిత తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను అందించిన పోలీసులు

**సూర్య మేడిపల్లి**



వేములవాడ పట్టణానికి చెందిన మీనా అనే మహిళ మేడిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌కు శనివారం రోజు వస్తున్న క్రమంలో ఫోన్ పోవడంతో వెంటనే మేడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మహిళ ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితురాలకు ఏఎస్ఐ శంకరయ్య ఫోన్‌ను అందించారు. పోయిన దొరికినందుకు మహిళ ఏఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఒప్పంద కార్మికులకు రూ.50 లక్షల ప్రమాద బీమా వర్తింప చేయండి

**-సింగరేణి ఉద్యోగుల సహజ మరణానికి కనీసం 20 లక్షల బీమా అమలు చేయండి**
**-సింగరేణిలో మొదలు పెట్టిన బీమా దేశానికి ఆదర్శంగా నిలిచిందని వెల్లడి**
**-ఏడు ప్రధాన బ్యాంకులకు సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ విజ్ఞప్తి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణిలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనే తొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఈ పథకాన్ని తమ సంస్థల్లో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ పథకాన్ని మొట్టమొదటగా సింగరేణిలో ప్రారంభించడంలో సహకారం అందించిన బ్యాంకుల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సింగరేణి భవన్ లో ఎస్ బిఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు, పొరుగు సేవల సిబ్బందికి రూ.40 లక్షల వరకు బీమా అందించడం సంతోషకరం. ఇప్పటి వరకు వివిధ ప్రమాదాల్లో మరణించిన 34 మందికి దాదాపు రూ.30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించాం. ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించింది" అని అన్నారు. అయితే ఒప్పంద కార్మికులకు కనీసం రూ.50 లక్షల ప్రమాద బీమా అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఉద్యోగులు ఒక వేళ సహజ మరణం తో చనిపోతే కనీసం 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ ఇచ్చే విషయంలోనూ సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. సింగరేణిలో అమలు చేస్తున్న ఈ బీమా పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, ఇప్పటికే కోలిండియా లోనూ అమలైందని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ ఒక మంచి సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరపడం లో సహకారం అందిస్తున్న బ్యాంకర్లకు తన ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ పవర్ ప్లాంట్లను, సోలార్ ప్లాంట్లను, పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ తదితర ప్రాజెక్టులను చేపడుతున్న నేపథ్యంలో



రుణ సదుపాయం కోరనున్నట్లు, దీనివల్ల ఇరు సంస్థలకు వాణిజ్యపరమైన లబ్ధి చేకూరుతున్నందున, ఉద్యోగుల కోసం అందించిన ప్రమాద బీమా సదుపాయాన్ని మరింత పెంచే ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. దీనిపై బ్యాంకర్లు సానుకూలంగా స్పందించారు. సింగరేణితో దీర్ఘకాల వాణిజ్య బంధాన్ని కొనసాగించేందుకు మెరుగైన ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రు, జిఎం(కో-ఆర్డినేషన్)టి.శ్రీనివాస్,ఏజీఎం(ఫైనాన్స్) చక్రవర్తి, పీఎన్ బి, ఎస్ బిఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్ లకు చెందిన ఉన్నతాధి కారులు సురేష్ కుమార్, సుమంత్ రెడ్డి, సుజీత్ ఝా, రేఖ రావు, రమేశ్, విక్రమ్ సింగ్, రాజేష్ సిన్హా, ఎడ్రిక్ అజయ్ డిసౌజా, శంకర్ కుమార్, రాజీవ్ కుమార్, వాణి, మాధురి, సైదులు, మణికం దన్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్న పల్లిలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. టపాసులు పేల్చి సీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనహృదయనేత విజయ రమణారావు నిండు నూరేళ్లు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకునే విధంగా ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ముష్కె రవి, సింగిల్ విండో డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుకర్, మాజీ వార్డు సభ్యులు చీర ఓదెలు, అనుముల రాజిరెడ్డి, ఆవుల తిరుపతి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రానవేన రామస్వామి, గ్రామ యూత్ శాఖ అధ్యక్షుడు నోముల కిరణ్, నాయకులు ఆవుల రామన్న, కూస సతీష్,జంగిలి రాజేష్, ముష్కె రాజ్ కుమార్, నోముల శ్రీనివాస్,చీర్లంచ రవి, ముష్కె చెర్ల రవి, ముష్కె అశోక్, నోముల మల్లయ్య ,ముష్కె సంధిల రాజయ్య, పోలోజు శ్రీనివాస్, గొడుగు సతీష్, చీర మల్లయ్య, అనుముల నర్సయ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం లోని మేడారం ప్రాథమిక సహకార సంఘం అద్వర్యం లో శనివారం నాడు పెర్కపల్లి బంజేరుపల్లి. ఎర్రగు ంటపల్లె . బొమ్మారెడ్డిపల్లె . కొత్తపల్లె . ధర్మారం .సాయంపేట . సావన పెల్లి. గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధర్మారం వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ రూపులనా యక్ తో కలిసి నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, ఏ ఎం సి వైస్ ఛైర్మెన్ అరిగే లింగయ్య. పలువురు డైరెక్టర్లు దీటీ శ్రీనివాస్, భారత స్వామి సాయిరి కుమార్ , మోర కొమురయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ,గుర్రం మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్ . నాయకులు ఎం. శంకరయ్య, ఎగ్గేలా స్వామి, దేవి రమణ, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, కళ్లెం హనుమంత రెడ్డి, నాడెం శ్రీనివాస్, అడువాల రవి, బండారి శ్రీనివాస్, మెన్నేని రాంబాబు, ఎండి రఫీ, అజ్మీర మల్లేశం, మంద శ్రీనివాస్, సత్తన్న సదయ్య,అచ్చె రాకేష్, విజ్జగిరి రమేష్, పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య ధర్మారం**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్బంగా ధర్మారం మండల కేంద్రం లోనిఅంబేద్కర్ చౌరస్థలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్బంగా కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రూపులనాయక్. నాయకులు దేవి జనార్దన్. కాడే సూర్యనారాయణ. కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి. పాలకుర్తి రాజేశం గౌడ్. ఒరేం చిరంజీవి. సగంటి కొండయ్య . ఎదుళ్ల అంజయ్య. బద్దం నర్సిహ్మారెడ్డి. కోల శ్రీనివాస్. దేవి లావణ్య. నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### గోల్డ్ మెడలిస్టు కు తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ చెందిన కదార కళాధర్ రెడ్డి- అరుణ దంపతుల కూతురు కదార హాస్య రెడ్డి కి శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2021-22 సంవత్సరానికి గాను ఎం ఫార్మసీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినందుకు గాను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, వైస్ ఛాన్సిలర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ సాధించి అందుకున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, రామగిరి మండల అధ్యక్షులు పరంకుశం శ్రీనివాస చారి, ఉద్యమకారులు బి.శంకర్, వనం శేషగిరిరావు, ఆరెందల ప్రకాష్, కీర్తి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గోన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దకల్వల గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ కారం గుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ సంతోష్, రియల్ ఎస్టేట్ రియల్ ఎస్టేట్ జిల్లా అధ్యక్షులు పెగడ రమేష్, వడ్నాల రమేష్, దేవనంది సదయ్య, మాజీ ఎంపీటీసీ ఉప్పు కొమురయ్య, సలేంద్ర రాజయ్య, ఉప్పు అంజయ్య, కోట మధునయ్య, కోట కొమురయ్య తదితరులు కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

**కొత్తపల్లి లో....**

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎంచర్ల తిరుమలేష్, పేర్క ప్రశాంత్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి సుకుర్, దబ్బేట అనిల్,చాట్ల నరేష్, చెరుకు విద్యాసాగర్ రెడ్డి, కెక్కర్ల సతీష్,కలవేన సంపత్, బైరి సతీష్,పేరుక సంతోష్ జునువాల శ్రీనివాస్, కనుకుంట్ల సత్తయ్య, ఎలబోతారం శంకర్, నాగరాజు పల్లె రాజేశం, పల్లె అంజయ్య, ఈరవేన రాజేందర్, చాట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీలకు ఎంపిక

**సూర్య - పెద్దపల్లి రూరల్**



రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడా పోటీలకు అండర్ 17 విభాగం లో జడ్.పి.హెచ్.ఎస్ అప్పన్న పాటకు చెందిన విద్యార్థులు అలీషా (9వ తరగతి) , శ్రీ అర్చన (9వ తరగతి), సృజన్ (8వ తరగతి) ఎంపిక య్యారు. మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డా .వేల్పుల సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ పురుషోత్తం ఉపాధ్యాయులు శ్రీదేవి కనకయ్య, ఎల్.శ్రీనివాస్ రాజేశ్వరరావు, మంజుల జ్యోతి, శ్రీనివాస్, భాస్కర్ వాసంతి, సోనీ ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని పెద్దపల్లి విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ దాసరి తిరుపతి అన్నారు. ఆలయ సమీపంలో విద్యుత్ నియంత్రికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో స్తంభాల వద్ద లూజు వైర్లు లేకుండా సరిచేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించారు. ఆలయ కమిటీ తరపున డి ఈ దాసరి తిరుపతికి ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి ఏ ఈ రవిచంద్ర , సిబ్బంది పాల్గొన్నారు

# విద్యా వ్యవస్థ పటిష్టతకు ప్రభుత్వ చర్యలేవి..!?

## - కొత్త విధానంతో మరింత నష్టం - డిటిఎఫ్ నేత యం.రఘు శంకర్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**




రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం, పటిష్టత కోసం చర్యలు తీసుకోవాలని, కొత్త విధానంతో వ్యవస్థ అవస్థల పాలవుతుందని డిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటి రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి యు.రఘు శంకర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో డిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ కొరకు టీచర్లతో కూడిన పర్యవేక్షక కమిటీలు వేయడం సమంజసం కాదని, రెగ్యులర్ మండల విద్యాధికారులను, ఉప విద్యాధికారులను నియమించి వారి ద్వారానే పాఠశాలల్లో బోధనాభ్యసన కార్యక్రమాలు పర్యవేక్షించబడాలని అన్నారు. సర్వీస్ రూల్స్ ప్రతిష్టంభన తొలగించి రెగ్యులర్ పర్యవేక్షణ అధికారులను నియమించి పాఠశాలలు పర్యవేక్షణ చేయాలని, అంతేగాని టీచర్లతో కూడిన కమిటీలు వేసి వారు పని చేస్తున్న పాఠశాలల్లో బోధనాభ్యసన కార్యక్రమాలకు ఆటంకం కల్గించవద్దని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లుగా ప్రభుత్వం చెబుతున్నా వాస్తవంగా నిధుల కేటాయింపు తక్కువగా ఉందని, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తుందని అన్నారు. కార్పోరేట్ విద్యారంగం పై ప్రభుత్వ నియంత్రణ ఏ మాత్రం లేకుండా పోయిందని, ప్రభుత్వ, ప్రైవేటు విద్యారంగ తారతమ్యాలు సమాజ అసమానతలు పెంచడానికి దోహదం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి కార్పొరేట్ విద్యారంగాన్ని నియంత్రణ చేసి సమాజంలో అసమానతలు పెరుగకుండా చూడాలని కోరారు. డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలు ఎస్.సి.ఈ.ఆర్.టి, పాఠశాల విద్యా సంచాలకులు, ఎస్ఎస్ఏ అధికారుల సమన్వయంతో ఇవ్వడం లేదని, రకరకాల బోధనేతర కార్యక్రమాలు నిర్వహించడం వలన రెగ్యులర్ బోధనకు ఆటంకం కలుగుతున్నదని, అలా కాకుండా అన్ని స్థాయిల్లో అధికారుల సమన్వయంతో అమలు చేయడానికి వీలుగా ఉండే కార్యక్రమాలు మాత్రమే ఇవ్వాలని కోరారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న డిఏలు విడుదల చేసి పిఆర్సీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖలో వివిధ యాప్‌లు, ఆన్ లైన్ డాటా నమోదుతో విద్యాబోధనకు ఆటంకం కలుగుతున్నదని, వీటిని తగ్గించి బోధనకు అవకాశం ఎక్కువ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రాంమోహన్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె. నారాయణ రెడ్డి, చకినాల రాంమోహన్, ఏ.దామోదర్, తాళ్ళపల్లి తిరుపతి, బి. రమేష్, శ్రీరాం చక్రధర్, తూముల తిరుపతి, వేల్పుల రత్నం, యు. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కళాఉత్సవ్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



ఈ నెల 6,7వ తేదీలలో రాష్ట విదాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టి.జి.ఐ.ఆర్.డి. (తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ),రాజేంద్రనగర్‌లో జరిగిన రాష్టస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 9వ తరగతికి చెందిన యన్.ప్రమధ శ్రీ,యస్.శ్రీ సాన్విక,కె.శ్రీ వికాస్,కె.వైష్ణవిలు రాష్టస్థాయి గాత్ర సంగీతం బృంద విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి పొంది, జాతీయస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంత రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీనాథ్ చేతులమీదుగా విద్యార్థులు మెమొంటో, సర్టిఫికేట్, 5000/- రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను, సంగీత ఉపాధ్యాయులను పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ,సమన్వయకర్తలు రబీంద్రపాత్రో, నాగరాజు, భవానీ, రాము, నిఖిత, సంగీత, ఉపాధ్యాయులు జితుమణి శర్మ, కిరణ్‌లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో "ఇల్లంతకుంట" కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం

**సూర్య, ఇల్లంతకుంట**



జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్ పెట్ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని, ఇంటింటా ప్రచారాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనా రాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటి రెడ్డి బాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకటర మణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, మానకొండూరు నియోజకవర్గ అధి కార ప్రతినిధి పసుల వెంకటి, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందులప్రసాద్, ఇల్లంతకుంట ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, డైరెక్టర్ అయ్య న్నగారి సత్తవ్వ,సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పుష్పలత, మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి,కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాది కడగండ్ల తిరుపతి, బాలరాజు, నవీన్, రమేష్,తిలక్ గౌడ్, అంజయ్య, గడ్డ మీది నాగ లక్ష్మీ, సుజాత, కొమురవ్వ, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విస్తృత ప్రచారం

**సూర్య తిమ్మాపూర్**



జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. జూబ్లీ నియోజకవర్గం పరిదిలోని షేక్ పేట్‌లో గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి గెలిపించాలని కోరారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలను, ప్రజా అవసరాలను పట్టించుకోలేదని, ఒంటెద్దు పోకడలతో రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ కుటుంబ పాలన కొనసాగించారని విమర్శించారు. విద్యావ్యవస్థ, వైద్యం, ఉపాధిని పట్టించుకోకుండా అధికార వ్యామోహంతో నిరంకుశంగా వ్యవహరించారని అన్నారు. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఆయన విమర్శించారు. మరోవైపు బీజేపీమత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా పార్టీ బలపడాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఉట్కూరి వెంకటరమణా రెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఆకుల సత్యం,కాత మల్లేశం,నేరెళ్ల విజయ్ గౌడ్,అంజయ్య, నవీన్ రెడ్డి, వెలిచాల జ్యోతి, తీగల పుష్పలత,తాళ్లపల్లి భాగ్యలక్ష్మి, రేపాక రమేశ్, కె.తిరుపతి, బి.ఆంజనేయులు, గూడ ఆంజనేయులు, కె.వీరేశం, కె.నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా జరిపారు పట్టణ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ టపాసులు కాలుస్తూ వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమనేని పర్శరామారావు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న సేవా అధ్యక్షులు పవన్ రాజులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్ ఎండి సలీం మండా అశోక్ పొన్నగంటి రవి దేశిని శ్రీనివాసు కుతాడు తిరుపతి మిడిదొడ్డి శంకర్ తిరుపతి శ్రీనివాస్ మురళి ప్రవీణ్ దొడ్డే శ్రీకాంత్ ప్రణయ్ కమలాకర్ ఎన్ఎస్‌సిఐ వాసాల సుధీర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాగర్ పాతకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు హైమద్ పుర చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ మమ్మద్ ఖలీమ్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ శరణ్య గౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ సోషల్ మీడియా డిస్టిక్ కోఆర్డినేటర్ ఆమీర్ సిరిపురం నాగప్రసాద్, చింతల కిషన్, ఎలగందుల మునీందర్, భూసా ప్రశాంత్ అంజాద్ ముహమ్మద్ అతిబ్ సాదిక్ వాజిద్ ఎకరం సికందర్, సోహెల్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో జమ్మికుంట కాంగ్రెస్ నేతలు

**సూర్య జమ్మికుంట**



హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో జమ్మికుంట మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం జరిపారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్‌తో కలిసి దేశిని కోటి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ ప్రచారంలో దొంత రమేష్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి బొంగోని వీరన్న మర్రి రామ్ రెడ్డి పంజాల అజయ్ కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటమ్ ఝాన్సీ రవీందర్ పాల్గొన్నారు.

## సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి లాంగ్ లీవ్ రేవంతన్న అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని సుడా చైర్మన్ జూబ్లీ హిల్స్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్‌లో అటెండ్ కాలేకపోయారని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజా జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,బొబ్బిలి విక్టర్,జీడీ రమేష్, మీరజ్,ఖలీల్,భారీ బషీర్,కొట్టే ప్రభాకర్, యనమల మంజుల, మహాలక్ష్మి, ఊరడి లత,పద్మ,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన నగను పోలీసులకు అందించి నిజాయితీ చాటుకున్న యువకులు

**సూర్య జమ్మికుంట**



రోడ్డుపైన వంద రూపాయలు కనబడితే అటు ఇటు చూసి జేబులో పెట్టుకునే ఈ కాలంలో రోడ్డుపై దొరికిన బంగారు గొలుసును ఇద్దరు యువకులు పోలీసులకు అప్పగించి అది పోగొట్టుకున్న మహిళకు ఇప్పించి తమ నిజాయితీని చాటుకున్నారు. మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేన తిరుపతి కనవేన ప్రశాంత్ అను ఇద్దరూ యువకులు వారి పనిమీద జమ్మికుంటలోని కాకతీయ డిజి స్కూల్ వద్ద మెయిన్ రోడ్ పై ద్విచక్ర వాహనంపై వెళుతూ ఉండగా అక్కడ వారికి రోడ్డుపై పుస్తెలతాడు కనిపించింది. వారు ఎలాంటి ప్రలోభానికి గురికాకుండా దానిని తీసుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో అప్పగించినారు. జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ ఆ బంగారు గొలుసు పోగొట్టుకున్న వారి గురించి విచారణ జరపగా ఆ పుస్తెలతాడు మల్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల స్రవంతి అను మహిళది అని నిర్ధారించుకున్నారు. వారిని పిలిపించి ఆ పుస్తెలతాడును ఆమెకి అప్పగించారు. ఈ సందర్భంగా తమకు దొరికిన బంగారు గొలుసును నిజాయితీగా బాధ్యతగా పోలీసులకు అప్పగించి బాధితురాలికి అందించినందుకు సిఐ రామకృష్ణ ఇద్దరు యువకులను అభినందించారు.

# స్థానిక హమాలీలు vs బీహార్ హమాలీలు

## - వరి ధాన్యం తూకంలో రగడ - రోడ్డెక్కిన రైతులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో వరి ధాన్యం తూకానికి సంబంధించి స్థానిక హమాలీలు (కూలీలు) అధిక డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుఫాను వల్ల ఇప్పటికే పంట నష్టపోయిన అన్నదాతలు, తక్కువ కూలీకి తూకం వేయడానికి సిద్ధమైన బీహార్ రాష్ట్రానికి చెందిన హమాలీలతో పనులు చేయించుకోవడానికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.



**- రైతుల ఆవేదన... రోడ్డుపై బైఠాయింపు...**

స్థానిక హమాలీలు ఎక్కువ కూలీ అడుగుతుండ



డంతో, ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశంతో బీహార్ హమాలీలను తీసుకురావాలని రైతులు నిర్ణయించుకున్నారు. అయితే పోలీసులు వచ్చి ఆ పనులను అడ్డుకోవడంతో, రైతులు తమ ధాన్యం బస్తాలతో నర్సింగాపూర్ గ్రామంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. వారు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు.

**- పోలీసుల వివరణ...**

ఈ ఘటనపై పోలీసులు మరో రకంగా స్పందించారు. ధాన్యం తూకం విషయంలో స్థానిక హమాలీలు ముందు రోజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. అందువల్లే గొడవలు జరగకుండా పరిస్థితిని పర్యవేక్షించడానికి మాత్రమే తాము అక్కడికి వెళ్ళామని పోలీసులు స్పష్టం చేశారు. రైతులు తమను అపార్థం చేసుకున్నారని పేర్కొన్నారు. రైతులకు విషయం చెప్పి శాంతియుతంగా ధర్నాను విరమింపజేశామని తెలిపారు.



## తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం కరీంనగర్ నూతన కార్యవర్గం నియామకం

**సూర్య, కరీంనగర్**

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకన్న ఆదేశాల మేరకు బొద్దుల గంగయ్య ఎన్నికల అధికారి (TPUS రాష్ట్ర ఉపాధ్యక్షుడు) కూరపాటి వెంకటరమణ సహాయ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో TPUS కరీంనగర్ నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అదే విధంగా మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. వేముల జమునని సన్మానించడం జరిగినది. ఈ సమావేశంలో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కరీంనగర్ కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా చిందాం శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా దీకొండ భూమయ్య,ఓద్నాల చంద్రమౌళి,వైస్ ప్రెసిడెంట్‌గా దూస రాజశేఖర్, మిట్టపల్లి రాజేంద్రప్రసాద్,ఆడేపు రాజేంద్రప్రసాద్, కొలిపాక కావ్య,దాసరి రాజమల్లు,జనరల్ సెక్రెటరీగా వంగా రవీందర్, ట్రెజరర్‌గా మంచికట్ల రవి, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ వి జమున, జల్దా భూమేశ్వర్, గట్టు రమేష్,కొండా వెంకట్రాజం,ఆర్గనైజింగ్ సెక్రటరీగా కూరపాటి వెంకటరమణ,గూడెల్లి లక్ష్మీనరసయ్య,మెరుగు వెంకటరమణ,గుడ్ల అమిత శ్రీ,పబ్లిసిటీ సెక్రటరీ,భాష బత్తిని కుమారస్వామి,దూస శ్రీనివాస్, ఆఫీస్ సెక్రటరీ ఈ సి మెంబర్స్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.





## కళోత్సవాల్లో రాష్ట్ర ప్రథమ స్థానం ..

**- జాతీయస్థాయికి ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్**

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని వి. శ్రీనిధి (9వ తరగతి)ని రాష్ట్రస్థాయి కళోత్సవాల్లో ప్రథమ బహుమతి సాధించి జాతీయస్థాయికి ఎంపికైనందుకు అభినందించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల పాత్ర విశేషమని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తున్న నాణ్యమైన బోధనను కొనియాడారు. విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థుల సమగ్రాభివృద్ధికై నిపుణులచే ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. విజేతకు పుష్పగుచ్ఛం అందజేసి జాతీయస్థాయిలోనూ అద్భుత ప్రతిభ కనబరచాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో రైఫిల్ షూటింగ్ వర్క్‌షాప్

**సూర్య, కరీంనగర్**

అద్విత ఇంటర్నేషనల్ స్కూల్, కరీంనగర్‌లో మిడిల్ స్కూల్, హై స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన రైఫిల్ షూటింగ్ వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రసిద్ధ కోచ్ అరుణ్ తేజ్ నిర్వహించారు.విద్యార్థులకు ఆయుధ భద్రత, సరైన భంగిమ, దృష్టి కేంద్రీకరణ, శ్వాస నియంత్రణ వంటి ప్రాథమిక సూత్రాలను ఆయన శిక్షణ ఇచ్చారు. "షూటింగ్ కేవలం క్రీడ మాత్రమే కాదు, మనసును స్థిరంగా ఉంచే సాధన" అని అరుణ్ తేజ్ అన్నారు.చైర్మన్ కొమరయ్య సౌగాని పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి దిశగా జరుగుతున్న కృషిని అభినందించారు. మ్యానేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సౌగాన ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం మరియు దృష్టి పెంచుతాయని అన్నారు. ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమం అద్విత యొక్క హోలిస్టిక్ లెర్నింగ్ దృక్పథానికి ప్రతిబింబమని పేర్కొని, కోచ్, ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ,క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, అద్విత యొక్క విలువలను ప్రతిబింబించింది.



## కవ్వంపల్లి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

**సూర్య, కరీంనగర్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఉట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఆకుల సత్యం, కాశ మల్లేశం, నేరెళ్ల విజయ్ గౌడ్,అంజయ్య, నవీన్ రెడ్డి, వెలిచాల జ్యోతి, తీగల పుష్పలత,తాళ్లపల్లి భాగ్యలక్ష్మి, రేపాక రమేష్, కె.తిరుపతి, బి.ఆంజనేయులు, గూడ ఆంజనేయులు, కె.వీరేశం, కె.నర్సింగం తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ సిబ్బంది వేదనపై స్పందించిన టీఎన్జీవోలు

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను టీఎన్జీవోస్ నేతలకు తెలియజేశారు. తక్కువ వేతనాలు,భద్రతా హామీ లేని పరిస్థితుల్లోనూ చిన్నారుల ఆరోగ్యం, పోషణ, సర్వేలు, ఎన్నికల విధుల్లో అంకిత భావంతో పనిచేస్తున్నామని ఈ సందర్భంలో వెల్లడించారు.ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది సమాజ నిర్మాణంలో నిశ్శబ్ద సైనికులని అభివర్ణించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఐఏఎస్ అనుమతితో టీఎన్జీవోలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో నేతలు, వివిధ సంఘాల ప్రతినిధులు, సుమారు 150 మంది అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## కార్తీక మాసం ప్రత్యేక తీర్థయాత్ర టూర్

**- కరీంనగర్ 1 డిపో నుంచి అన్నవరం**

**సూర్య, కరీంనగర్**

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ 1 డిపో నుండి ప్రత్యేక తీర్థ యాత్ర టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేయబడింది. 2025 నవంబర్ 11 (మంగళవారం) సాయంత్రం 5.00 గంటలకు కరీంనగర్ బస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్సు అన్నవరం వైపు బయలుదేరుతుంది అని కరీంనగర్-1 డిపో మేనేజర్ ఐ.విజయ మాధురి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పర్యటనలో అన్నవరం, పిఠాపురం 10వ శక్తిపీఠం, సింహాచలం, విజాగ్ కైలాసగిరి బీచ్, ద్వారక తిరుమల దర్శనాలు ఉండగా, టూర్ నవంబర్ 13 రాత్రి కరీంనగర్ చేరుతుంది.ప్రయాణ ఛార్జీలు పెద్దలకు: రూ.3500,పిల్లలకు: రూ.2625లుగా ఉన్నాయని...వివరాల కోసం ఫోన్ నంబర్లు 73828 49352, 99592 25920, 80746 90491సంప్రదించాలని తెలిపారు.

## కరీంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కరీంపేట గ్రామంలో తాడికల్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పర్సన్ ఇంచార్జి, చైర్మన్‌తో కలిసి జెడ్పీటీసి మాజీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కాంటాలు పూర్తయిన వెంటనే రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య, రైతులు, ఐకెపి స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి యోగాలో ఛాంపియన్గా నిలవాలి

**- జిల్లా యోగా అసోసియేషన్ చైర్మన్ రవీందర్ సింగ్**

**సూర్య, కరీంనగర్**



ఈ నెల 9న రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపి యూనివర్సల్ పాఠశాలలో జరిగే 12వ సబ్ జూనియర్స్ జూనియర్స్ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్లో కరీంనగర్ జిల్లా యోగా క్రీడాకారులు ఛాంపియన్గా నిలవాలని కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో జిల్లా జట్టుతో ఫోటో ప్రోగ్రాం సందర్భంగా ఇటీవల జిల్లాకు ఎంపికైన యోగా క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు జిల్లా నుండి అత్యధిక క్రీడాకారులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇట్టి పోటీలకు 8 నుండి 18 సంవత్సర ములలోపు వివిధ ఏజ్ కేటగిరీలలో ఎంపికైన 50 మంది బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొంటున్నారని జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష- కార్యదర్శులు నాగిరెడ్డి సిద్దారెడ్డి-గుంటి రామకృష్ణలు తెలిపారు.జిల్లా జట్టుకు జిల్లా యోగా అసోసియేషన్ కోశాధికారి స్వరూప చారి,యోగా కోచులు వి.కిష్టయ్య, పి.మల్లేశ్వరి,హసీనలు కోచ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నారని తెలిపారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**

స్థానిక తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నేత & వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని, విద్య,క్రీడారంగాల్లో సంస్కరణలు రాష్ట్రానికి గౌరవం తెస్తున్నాయని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపన, బడుగు బలహీన వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు.అన్ని శాఖలను సమన్వయం చేస్తూ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరవేస్తూ సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు. యువతకు ఉపాధి అవకాశాలు సమకూర్చడంలో ప్రభుత్వం చూపుతున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నిరుపయోగంగా క్రీడా మైదానాలు

## - మైదానాలలో సదుపాయాల కొరత - క్రీడలపై మక్కువ చూపని విద్యార్థులు
## - వరి వడ్లు ఆరబోయడానికి వినియోగం



**సూర్య ముస్తాబాద్**

గ్రామాల్లో క్రీడా మైదానాలను ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన "తెలంగాణ క్రీడా ప్రాంగణం" కార్యక్రమం కింద అనేక క్రీడా ప్రాంగణాలు ప్రస్తుతం నిరుపయోగంగా మారి, ధాన్యం ఆరబోయడం,ఇతర అవసరాల కోసం ఉపయోగించబడుతున్నాయి. ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేసిన ఈ మైదానాల నిర్వహణ లోపించడం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం లేకపోవడం,సరైన సదుపాయాలు లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది.

**- నిర్వహణ లేకపోవడం...**

క్రీడా ప్రాంగణాల నిర్మాణం పట్టించుకోకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ప్రభుత్వం పట్టించుకోకపోవడం,దీనికి తోడు అధికారులు గాలికి వదిలేయడంతో అనేకచోట్ల కేవలం నామమాత్రంగా తయారయ్యాయి క్రీడా ప్రాంగణాలు నిర్వహణ లేకపోవడంతో చెత్తాచెదారం,పిచ్చి మొక్కలతో కనిపిస్తున్నాయి.

**- సదుపాయాల కొరత...**

క్రీడా ప్రాంగణాలలో సాధారణంగా వాలీబాల్, ఖోఖో,కబడ్డీ,లాంగ్ జంప్ వంటి ఆటలకు అవసరమైన పరికరాలు ఉంటాయి.అయితే, చాలా ప్రాంగణాలలో పరికరాలు లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారింది.క్రీడా పరికరాలు,స్పోర్ట్స్ కిట్‌ల వంటి పరికరాలు చాలా గ్రామాలకు చేరలేదు.ఇలా సరైన పరికరాలు లేకపోవడంతో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఈ ప్రాంగణాలకు తీసుక రాకపోవడంతో విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపడం లేదు.

**- ఇతర అవసరాలకు...**

క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన క్రీడ ప్రాంగణాలలో క్రీడ పరికరాలు లేకపోవడంతో క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారి దాన్యం ఆరబోయడం వంటి వాటికి తాత్కాలికంగా ఉపయోగించుకుంటున్నారు.

---

# పంటల పరిశీలనలో ఊషన్నపల్లి పాఠశాల విద్యార్థులు

## - పత్తి, పసుపు, వరి, పామాయిల్ పంటల పరిశీలన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు శనివారం పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాల పిల్లల్ని సమీపంలోని పంట పొలాల వద్దకు తీసుకెళ్ళారు. వాటిని పిల్లలకు చూపించారు. పత్తి, పసుపు, వరి, పామాయిల్ పంటలను పిల్లల చేత పరిశీలింప చేశారు. వివిధ రకాల పంటలను ఆయన పిల్లలకు చూపిస్తూ వాటి గురించి వివరించారు. ఈర్ల సమ్మయ్య పంటలకు సంబంధించిన పలు ప్రశ్నలు అడుగుతూ పిల్లల చేత సమాధానాలు రాబట్టారు. పంటలపై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి, పంటల గురించి పిల్లల చేత మాట్లాడించారు. పంటల పరిశీలనలో పిల్లలు ఆనందంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు వివిధ రకాల పంటల గురించి చెప్పడమే కాకుండా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, వాటి గురించి అవగాహన పరుస్తున్నా మన్నారు. దీనివల్ల పిల్లలు పంటలను గురించిన పూర్తి పరిజ్ఞానాన్ని పొందుతారని, ఈ విధంగా నేర్చుకున్న అంశాలు పిల్లల్లో ఎక్కువ కాలం నిలిచి ఉంటాయన్నారు. పాఠశాల పని వేళల్లో కాకుండా సెలవు రోజుల్లో ఇలాంటి క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టడం వల్ల పిల్లల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం జరుగదన్నారు. ఇకనుంచి సెలవు రోజుల్లోనే క్షేత్ర పరిశ్రమలు చేపట్టినట్టు ఆయన తెలిపారు.





---

# సాయంత్రం సంధ్యా సమయం... ఆకాశంలో అరుణ వర్ణం

## - ఆకాశంలో కుంకుమ ఆరబోసినట్టుగా చూపరులను ఆకట్టుకున్న ఆకాశం



**సూర్య గంభీరావుపేట**

వాతావరణంలో మార్పుల వలన సాయంత్రం సంధ్యా సమయంలో సూర్యుడు అస్తమిస్తున్న వేళ ఆకాశం చూపారులను కనువిందు చేసింది. ఆకాశంలో పసుపు, ఎరుపు, నీలం రంగులు అరబోసినట్లు దర్శన మిచ్చింది.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని పంట పొలాలలో శనివారం ఆవిష్కృతమైన ఈ సుందర దృశ్యం చూపరాలను విశేషంగా ఆకట్టుతుంది. సాయంత్రం సంధ్యా వేళ ఆకాశంలో అరుణ వర్ణంలో ఉండటాన్ని పకృతి ప్రేమికులు సెల్ఫోన్ కెమెరాల్లో బంధించి సుందర దృశ్యాన్ని ఆస్వాదించారు.

- ఫొటోలు. సూర్య విలేకరి బొంగు మల్లేశం యాదవ్



---

# శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి సమావేశం

**సూర్య, శంకరపట్నం:**



దశావతారాల్లో ఒకటైన శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ రాజిరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో భక్తుల సౌకర్యార్థం కళ్యాణ మండపాన్ని కిరాయికి ఇవ్వడం, దేవస్థానం ప్రాంగణంలో పూజా సామగ్రి విక్రయాల కోసం ఏడాది కాలానికి టెండర్లు ఆహ్వానించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆమోదంతో ఈ నిర్ణయాలు త్వరలో అమల్లోకి రానున్నాయని ఆయన తెలిపారు. దేవస్థానం ఆదాయ వృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మండలి కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో దేవస్థానం ఈవో కె. సుధాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు తాడిచర్ల తిరుపతి, ముకిరాల లక్ష్మణ రావు, మీస రవీందర్, రామగిరి తిరుమల, ఎడ్ల తిరుపతి, ఆలయ ప్రధాన అర్చకులు శేషం మురళీధర్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కిషన్ రెడ్డి మృతి

## - పెళ్లి వేడుకలో విషాదం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన చొల్లేటి కిషన్ రెడ్డి పెళ్లి వేడుకలో డ్యాన్స్ చేస్తూ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ దుర్ఘటన గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన కిషన్ రెడ్డి సమీప బంధువు రఘోత్తమ రెడ్డి కూతురు వివాహం శుక్రవారం హన్మకొండలో జరిగింది. సాయంత్రం పోతిరెడ్డిపేట గ్రామంలో పెళ్లి బారాత్ నిర్వహించారు. ఈ బారాత్ లో కిషన్ రెడ్డి ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు కుప్పకూలిపోయారు. వెంటనే స్థానికులు హుటాహుటిన ఆయనను హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు ధ్రువీకరించారు. వైద్యుల ధ్రువీకరణ అనంతరం మృతదేహాన్ని తిరిగి పోతిరెడ్డిపేటకు తరలించారు. మృతుడు కిషన్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉంది. ఆయన గతంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ కమిటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ గా కూడా పని చేశారు. కిషన్ రెడ్డి గతంలో కూడా గుండెకు సంబంధించిన చికిత్సలు చేయించుకున్నట్లుగా సమాచారం. సీనియర్ నాయకుడి ఆకస్మిక మరణంతో పోతిరెడ్డిపేట గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. శనివారం కిషన్ రెడ్డి మృత దేహాన్ని మాజీమంత్రి, రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బ%శీ%డ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, ఓసి జెఏసి నాయకులు పోలాడి రామారావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు సందర్శించి పరామర్శించారు.

# శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలో నూతనంగా నిర్మితమైన శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ విగ్రహ పంచకుండా సహిత ప్రయాణిక ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.శ్రీశ్రీశ్రీ పరమాత్మానందగిరి కరకములచే విగ్రహ ప్రతిష్ట జరిగింది.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బి వై నగర్ శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ విగ్రహ పంచకుండాత్మక సహిత త్రయాగ్నిక ప్రతిష్ట మహోత్సవ వేడుకలు మూడు రోజులగా జరుగుతుండగా శనివారం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది.శ్రీ వరసిద్ధి వినాయక స్వామి విగ్రహ, మూషిక కూర్మ బలిపీఠ శిఖర ధ్వజస్తంభముల ప్రతిష్టాపన పరమాత్మానందగిరి స్వామి దివ్యకర కనులమూలచే నిర్వహించారు. అనంతరం ప్రాణ ప్రతిష్ట కలాన్యాసము నేత్రోనిమిలనం,జయ దయ హోమం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు వేద పండితులైన పద్మత్ముల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.



# ఘనా దేశం లో పెట్టుబడులకు సింగరేణికి ఆహ్వానం

**-సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం -కీలక ఖనిజాలలో భాగస్వాములమవుతామని వెల్లడి**
**-సింగరేణి విస్తరణలో ఇది ఒక శుభపరిణామం -సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రపంచంలోనే వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీస్, లిథియం తదితర ఉత్పత్తులకు ప్రముఖ దేశంగా పేర్కొనే రిపబ్లిక్ ఆఫ్ ఘనా దేశం సింగరేణి సంస్థను తమ దేశంలో పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం ఘనా దేశ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం వారు సింగరేణి సంస్థ సీఎండీ నూనావత్ బలరాం నాయక్ తో సమావేశమై పలు వ్యాపార అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఘనా దేశ ప్రతినిధి బృందం మాట్లాడుతూ తమ దేశం లో ఖనిజ రంగంలో పెట్టుబడులకు అవకాశం ఉందని, ఈ విషయంలో అపార అనుభవం గల సింగరేణి సంస్థకు తాము స్వాగతం పలుకుతున్నామన్నారు. తమ దేశంలో ప్రధానంగా వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీస్ , లిథియం వంటి పలు ఖనిజాల తవ్వకం, ఉత్పత్తులు పెద్ద ఎత్తున జరుగుతుంటాయని విదేశాలకు కూడా ఎగుమతి చేస్తుంటామన్నారు. అయితే ఉత్పత్తి పెంచడానికి ఇందుకు అవసరమైన పెట్టుబడులను ఆహ్వానించడం కోసం వచ్చామని, మైనింగ్ లో ఎంతో అనుభవం ఉన్న సింగరేణి సంస్థ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. తమ దేశంలో



బొగ్గు మైనింగ్ కూడా ఉందని, ఇందులోనూ సింగరేణి సహకారాన్ని కోరుతు న్నట్లు పేర్కొన్నారు. దీనిపై సీఎండీ నూనావత్ బలరాం నాయక్ స్పందిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా విదేశాల్లో ఇతర ఖనిజాలు, కీలక ఖనిజ రంగాల్లో కూడా ప్రవేశించాలని ఇప్పటికే నిర్ణయించి ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఘనా దేశంలో కూడా మైనింగ్ జరపడానికి గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు. కీలక ఖనిజ తవ్వకాలకు అవకాశం ఉంటే అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో ఘనా దేశానికి చెందిన సాంకేతిక బృందం కేంద్ర ప్రభుత్వం తో సమావేశం కానుందని ఆ దేశ ప్రతినిధి బృందం పేర్కొంది. ఆ సమయంలో మరో దఫా సమావేశం కావలసిందిగా, అలాగే తమ దేశానికి సింగరేణి బృందాన్ని కూడా పంపించాల్సిందిగా వారు సీఎండీ ని కోరారు. దీనిపై సీఎండీ నూనావత్ బలరాం నాయక్ సానుకూలంగా స్పందిస్తూ సింగరేణి అధికారుల బృందాన్ని పంపిస్తామని పేర్కొన్నారు. మొత్తం మీద చూస్తే తొలిసారిగా ఒక ఆఫ్రికా దేశంలో అడుగుపెట్టడానికి సింగరేణి సంస్థ ముంగిటకు అవకాశం వచ్చిందని పేర్కొనవచ్చు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రు, జిఎం(కో-ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఘనా దేశ ప్రతినిధి బృందంలో బిజినెస్ కన్సల్టెంట్ అబ్దుల్ సలాం మోర్గాన్ అగ్బోటు, ఘనా దేశం తరపున మాలి దేశ రాయబారి అహ్మద్ ఉమర్ సాండా , ఘనాదేశ అధ్యక్షుడు జాన్ సోదరులు ప్రముఖ వ్యాపారవేత్త మైకేల్ మహామ , ఘనా దేశ స్టాండర్డ్స్ బోర్డ్ ఛైర్మన్ మొగ్తారి హుడు, ఘనా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్యాలయ సీనియర్ కరస్పాండెంట్ అగ్రే ఎలిషమా ఫ్రెడరిక్ , నేషనల్ సెక్యూరిటీ విభాగం అధికారి అంగా మ్యైన్ సైతాసలిఫు, ప్రముఖ వ్యాపారవేత్త అగ్బెంకోర్ ఎడ్నా ఈడెం , ఘనా బిజినెస్ హెడ్ పరుల్ కక్కర్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. సిఎం చేస్తున్న అభివృద్ధి పనులతో రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకం పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూటీలో దూరిన పాము

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో హనుమాన్ దేవాలయ సమీపంలో శనివారం రోడ్డు పై పార్క్ చేసిన స్కూటీ లో నాగు పాము దూరింది. స్కూటీ లో పాము ఉన్న విషయాన్ని గమనించిన పరిసర వాసులు స్కూటీ యజమానికి సమాచారం ఇచ్చారు. యజమాని వచ్చి ఎంత వెతికినా స్కూటీ లోకి వెళ్లిన పాము కనిపించకపోవడంతో స్కూటీ స్పేర్ పార్ట్స్ విప్పుతుండగాపెట్రోల్ ట్యాంక్ కింద ఉన్న పామును గుర్తించి బయటకు తీసి ఊరి చివర వదిలి పెట్టారు. ఎవరికి అపాయం జరగకపోవడంతో అందరూ ఉపిరి పీల్చుకున్నారు.

## నేడే చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభ

**సూర్య సిరిసిల్ల టౌన్**



నేడు జరిగే కామ్రేడ్ సిపి 41వ వర్ధంతి సభను జయప్రదం చేద్దామని ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం తెలిపారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత విప్లవోద్యమ నేత సిపిఐ ఎంఎల్ పార్టీ అగ్రనేత గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ సిరిసిల్ల పట్టణం శాంతినగర్ లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నేడు ఘనంగా నిర్వహిస్తున్నామని ఇట్టి సభను కార్మిక కర్షక ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు నాయకులు గుజ్జ దేవదాస్, ఏ.సత్తయ్య,నరసయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఒక కాంగ్రెస్ నాయకుడు వినూత్నంగా నిర్వహించారు. చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల ను ఘనంగా జరుపుకున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని తీగలగుట్టపల్లి రెండవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొలగాని అనిల్ చిన్నారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, నరేష్, వెంకటేష్, రాజు, కుమార్, చిన్నారులు పాల్గొన్నారు.

## వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థినికి గోల్డ్ మెడల్

**సూర్య సిరిసిల్ల టౌన్**



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో సిరిసిల్ల వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థిని కొంపెల్లి వీణ గోల్డ్ మెడల్ అందుకుంది. శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో సిరిసిల్ల వికాస్ డిగ్రీ కళాశాల చదివిన కొంపెల్లి వీణకు గోల్డ్ మెడల్ వచ్చింది.గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం పట్ల వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బొగ్గుల జగన్ గౌడ్,అధ్యాపక బృందం అభినందించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో కొంపెల్లి వీణకు శాలువా బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంకితభావంతో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు

**- క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీ వీరావు, క్లబ్ కోశాధికారి కొప్పుల శ్రీపాద రావు ,డైరెక్టర్ దుబ్బాక సత్య రెడ్డి ల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గుర్తించబడిన రోగులను ఆపరేషన్ కోసం పంపించగా వారు విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేసుకుని శనివారం తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని, ఈ కంటి వైద్య శిబిరం ద్వారా అనేకమంది ప్రజలకు మళ్లీ వెలుగునిచ్చే అవకాశం దక్కడం మాకు ఆనందం అని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం మరిన్ని వైద్య శిబిరాలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు బ్రెడ్ ప్యాకె ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కో-ఆర్డినేటర్ మోలుమూరి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయం
## పి.టి.సి మెంబర్ గా కాయితి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టనానికి చెందిన కాయితి శంకర్ జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి.మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు. శనివారం చొప్పదండి నవోదయ విద్యాలయం లో పేరెంట్స్ టీచర్స్ జనరల్ బాడి సమావేశం ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశంలో పేరెంట్స్ రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను పిసిసి మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తనపై నమ్మకంతో విద్యాలయ పి.టి.సి మెంబర్ గా ఎన్నుకున్నందుకు పేరెంట్స్ కు ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు.విద్యాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానని కాయితి శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పేరెంట్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా జగిత్యాల పురాణిపేట ఆంజనేయ స్వామి ఆలయం లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయం క్రీడలు పరిశ్రమలు సాంకేతికత అభివృద్ధి కి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజా పాలన తో ప్రజల మన్ననలు పొందారన్నారు.గురుకుల విద్యారులకు 40 శాతం డైట్ చార్జీలు పెంచడం తో నాణ్యమైన భోజనం .జగిత్యాల అభివృది లో సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి కిజగిత్యాల నియోజకవర్గం ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా సేవలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కొత్త ప్రతాప్, గంగాధర్, బాలే శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధత గుడుంబా పట్టివేత

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం వట్టెంల వద్ద రూరల్ ఎస్ఐ వెంక ట్రాజం ఆధ్వర్యంలో శనివారం వాహన తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో నమిలి గుండుపల్లి గ్రామా నికి చెందిన పల్లెపు మల్లేశం వద్ద నిషేధిత 3 లీటర్ ల గుడుంబా పట్టుబడింది. గుడుంబా, మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్రాజం తెలిపారు.

## స్థానికులకే గదులు అద్దెకు ఇవ్వాలని విజ్ఞప్తి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పట్టణంలో వ్యాపార సముదాయాలు, వ్యక్తిగత గదులను స్థానికులకే అద్దెకు ఇవ్వాలని భవన ఓనర్లను మార్వాడీ గో బ్యాక్ జెఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ పోలం సతీష్ యాదవ్, కో కన్వీనర్ కళ్ళేపల్లి రవి కోరారు. ఈ మేరకు పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాదూరి వినోద్ కు శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. పెద్దపల్లిలో మార్వాడీలకు ఇచ్చిన గదులను వాపస్ తీసుకుని స్థానికులకు ఇవ్వాలని కోరారు. తమ పోరాటానికి మద్దతు ఇచ్చి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సన్మాన మహోత్సవం

## - వేములవాడ ఆర్యవైశ్య జర్నలిస్టులకు ఘన సత్కారం

**సూర్య, వేములవాడ**




హైదరాబాద్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యాలయంలో శనివారం "జర్నలిస్టులకు సన్మాన మహోత్సవం" అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్య వైశ్య జర్నలిస్టుల సేవలను గుర్తించి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణా రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి హాజరయ్యారు. వారి చేతుల మీదుగా సన్మాన సభ పై పేరుపేరునా ప్రతి ఒక్క ఆర్య వైశ్య జర్నలిస్టులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నిస్వార్థంగా ఎలాంటి స్వలాభం ఆశించకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివి అని అన్నారు. అలాంటి జర్నలిస్టు వృత్తిలో ఉంటున్న ఆర్యవైశ్యులను సన్మానించడం ఆనందాన్నిస్తుందన్నారు. ఈ సందర్భంగా మన వార్త దినపత్రిక నుండి హాజరైన ఆర్యవైశ్య జర్నలిస్టులు మాట్లాడుతూ తమ ఆత్మీయ నాయకత్వంలో జర్నలిజం రంగానికి గౌరవం చేకూర్చిన ఈ కార్యక్రమం నిజంగా ప్రశంసనీయమైనదని అన్నారు. ఆర్య వైశ్యుల గౌరవం కోసం, వృత్తి పరమైన నిబద్ధతను గుర్తించి చేసిన ఈ సన్మానం ప్రతి జర్నలిస్టు హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. వాసవి మాత ఆశీస్సులతో, వాసవి సూత్రాలను ఆచరిస్తూ, సమాజ సేవలో ముందంజలో ఉన్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ కార్యక్రమం ద్వారా ఆర్య వైశ్యుల చైతన్యానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు మాట్లాడుతూ ఈ సన్మాన మహోత్సవాన్ని సఫలమయ్యేలా చేయడంలో కృషి చేసిన అందరికీ, ముఖ్యంగా వేదికను అలంకరించిన ప్రముఖులకు, నిర్వాహకులకు,ఆర్యవైశ్య జర్నలిస్టులకు, సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రముఖులు, సభ్యులు, వేములవాడ ఆర్యవైశ్య జర్నలిస్టులు జిల్లా రమేష్, కొల్లూరి శ్రీనివాస్, దెబ్బెటి ప్రవీణ్, తాటిపల్లి నరసింహస్వామి పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**సూర్య, వీణవంక**




వీణవంక మండలంలోని ఎల బాక గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ ఊట్ల దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. లయన్స్ క్లబ్ కరీంనగర్, గోల్డెన్ శాతవాహన, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ సిటీ స్కాన్ దయాగ్నస్టిక్ కరీంనగర్ వారి సహకారంతో శనివారం ఎలబాక గ్రామంలో సుమారు 150 మందికి దయాబెటిస్, రక్తపోటు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మితాహారం తినాలని, ఆకుకూరలు, కూరగాయల భోజనం చేయాలని, మద్యం సేవించరాదని, ప్రతి రోజు యోగా, వ్యాయామం చేయాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తక్కువ ధరలో ఆరోగ్య పరీక్షలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్. గిరిధర్ రావు,కార్యదర్శి నర్సింహారెడ్డి, కో ఆర్డినేటర్ ఎం. శంకర్, ఉపాధ్యక్షులు రాములు, డైరెక్టర్లు గంగాధర్, వెంకటస్వామి, వెంకటస్వామి, దయాగ్నటిక్ సెంటర్ ల్యాబ్ నిర్వాహకులు వినయ్, రవి, జిల్లా మాజీ రైతుబంధు సభ్యులు ముత్యాల శంకర్ యాదవ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు యం. భూమయ్య, మాజీ ఉప సర్పంచ్ రాజారాం, మాజీ సర్పంచ్ మాడ మధుసూదన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కొయ్యడ జాన్, కాశిపాక లూక తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ఆవరణలో శ్రీ గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మంత్రశిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయ పీఠాధిపతులు శ్రీ బసవత్తుల రాజమౌళీశ్వర స్వామి వారి పర్యవేక్షణలో అర్చక బృందం వేదమంత్రచరణ మధ్య సుప్రభాతం, విశ్వకర్మ ఉపనిషత్ పారాయణం, గోపూజ, పంచ పల్లవ తోరణాలంకరణ, గణపతి పూజ, పుణ్యా వచనం, దీక్ష కంకణ ధారణ, యజ్ఞోపవీత ధారణ, అంకురార్పణ, జరిపారు అనంతరం విశ్వ జ్యోతి ప్రజ్వలన, పంచ బ్రహ్మ, మరి ఛాయని నవబ్రహ్మ, యోగిని, ఏకాశిత వాస్తు క్షేత్ర పాలిత, సర్వతో భద్రాద్రి మంటపారాధన, అగ్ని ప్రతిష్ట, తీర్థ గోష్టి నిర్వహించారు, సాయంత్రం పంచామృతాభివాసం, పంచవర్ణ పూజ, యంత్ర పూజ, అష్టోత్తర ద్వశా క్షర మంత్ర హవనం, బలి హరణ కార్యక్రమాలను నిర్వహించారు చిట్టోజు రజిత శ్రీనివాస్ దంపతులు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ పూజలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకార రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సూరాచారితో పాటువిశ్వబ్రాహ్మణ సంగం నాయకులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టి కార్మికులకు ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలం లోని రాఘవాపూర్ లోని ఇటుక బట్టి కార్మికులకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆర్కే గార్డెన్ ఎదురుగా రాఘవాపూర్ లో గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ నాగరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.విలయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్మ్యాన్ మెడ్ కేర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 217 మందికి బీపీ,షుగర్ అవసరమైన వారికి ఇసిజీ, 2డి ఎకో పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ గజవెల్లి గణేష్ తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డీలర్లు అశోక్, పాల్గొన్నారు.



# హలో మాల - చలో ఢిల్లీ

## - రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం

**సూర్య, తిమ్మాపూర్**



నవంబర్ 26 న ఢిల్లీలో జరుగనున్న హలో మాల - చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభకు రాష్ట్రవ్యాప్తంగా మాలలు భారీగా హాజరుకావాలని జాతీయ మాల మహానాడు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఎస్సీ రిజర్వేషన్‌ను 15% నుంచి 20% కి పెంచడం, జీఓ 99 రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించడం, నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టడం, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రం ముద్రించడం, ఎస్సీ-ఎస్టీలపై దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావడం, అట్రాసిటీ చట్టానికి ఆటంకంగా ఉన్న 41 సీఆర్పీసీ సెక్షన్‌ను రద్దు చేయడం వంటి 12 డిమాండ్లతో చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడి అంజయ్య (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఎలుక ఆంజనేయులు (జిల్లా ప్రధాన కార్యదర్శి), లింగం కుమార్ (మానకొండూరు ఇంచార్జి), ఎలుక రాజు (తిమ్మాపూర్ మండల అధ్యక్షులు), కర్ర మణికంఠ (మండల ప్రధాన కార్యదర్శి), సుంక నరేందర్ (గౌరవ అధ్యక్షులు), బూడిద వినోద్, దొంత కనకయ్య, రొడ్డ మహేష్, సుంక విజేందర్, సుంకరి కిరణ్, బురుగు అంజయ్య, కమాద్రి శంకరయ్య, చెమేల కనకయ్య, మశం లక్మయ్యా, ఎలుక సంతు, చందు, ప్రశాంత్, భాస్కర్, ఆక్షేయ్, ఆదర్శ్, నిహంత్, వెంకటేష్, అమృతరాజు తదితరులు పాల్గొన్నారు:

# 150 మస్టర్‌లు నిండని కార్మికులు 320 మంది

## - కౌన్సిలింగ్ కు హాజరైన వారు 122 మంది

## - ఉద్యోగం కాపాడుకోండి - ఏజెంట్ కోడం జనార్ధన్

**సూర్య, సెంటినరీ కాలనీ 02 :**




ఏ.ఎల్.పీ. మైన్‌లో జనవరి 2025 నుంచి అక్టోబర్ 2025 వరకు 150 రోజుల కంటే తక్కువ మస్టర్ హాజరు ఉన్న ఉద్యోగుల కోసం కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. మొత్తం 320 మంది ఉద్యోగుల్లో 122 మంది హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి కోడం. జనార్ధన్ మాట్లాడుతూ కంపెనీ సర్క్యులర్ ప్రకారం హాజరు మెరుగుపరచడం, ఉత్పాదకత పెంపు కోసం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు క్రమం తప్పకుండా డ్యూటీలకు హాజరు కావాలని, కంపెనీ అన్ని రకాల సౌకర్యాలు, సంక్షేమ సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు. ఉద్యోగుల క్రమశిక్షణతో కూడిన హాజరు కృషి వారికే కాకుండా కంపెనీ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. దూరప్రాంతాల నుంచి విధులకు వస్తున్న ఉద్యోగులు పని ప్రదేశానికి సమీపంలో క్వార్టర్లు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ హాజరును మెరుగుపరుచుకోవాలని ప్రాజెక్ట్ అధికారి కోరారు. మేనేజర్ హస్తి. పెంచలయ్య, సంక్షేమాధికారి అదే మధు, ఏఐటీయూసీ సెక్రటరీ ఇప్ప గంగాధర్, ఉత్తమ ఉద్యోగి మల్లేష్, సుమన్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ కూతురు సాయి చైత్ర కు రెండు గోల్డ్ మెడల్స్

**సూర్య, కరీంనగర్**



సీనియర్ జర్నలిస్ట్ కామినేని మధుసూదన్ కూతురు కామినేని సాయి చైత్ర డిగ్రీ, పీజీలలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ద్వారా రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. కరీంనగర్లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో చదివిన కరీంనగర్ కు చెందిన కామినేని సాయి చైత్ర డిగ్రీలో బిబిఎంలోను, పీజీలో ఎంబీఏ లోను శాతవాహన యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. కళాశాల యజమాన్యం గర్వపడేలా ర్యాంకులు సాధించి రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన రెండవ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సాయి చైత్ర రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సాగర్ విద్యార్థిని చైత్రను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా చెప్పారు. తన పేరెంట్స్ కామినేని సరిత, మధుసూదన్ (సీనియర్ జర్నలిస్ట్) ఆంధ్రప్రభ,ప్రోత్సాహంతో పట్టుదలతో చదుకోగలిగానన్నారు. సహకరించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హమాలి కార్మికులకు తాడు కట్టే డబ్బులు ఇవ్వాలి

## - ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి కదారి రాములు

**సూర్య,ఇల్లంతకుంట**



వరి దాన్యం లారీ లో లోడ్ చేసి, తాడు కట్టిన హమాలి కార్మికులకు మామూలు డబ్బులు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కాదారి రాములు డిమాండ్ చేశారు. శనివారం మండలం లోని పోత్గూరు గ్రామంలో హమాలి కార్మికుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు మాట్లాడుతూ హమాలి కార్మికులకు తాడు మామూల్ డబ్బులు ఇవ్వాలని, హెల్త్ కార్డులను, ప్రమాద బీమా సౌకర్యం రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్వింటాల్‌కు రూ.60లు ఇవ్వాలని, కార్మికుల యొక్క సమస్యలపై గతంలో అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హమాలి సంఘం భూంపల్లి భూమి రెడ్డి, తాండ ఎల్లయ్య, పండు కొమురయ్య, దామరాషయ్య,కదురు మొండయ్య, కదిరి శీను, ఒంటి బాలయ్య, బోసుల రాజేశం,సంఘం నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**- జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని భూపాలపల్లి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు . డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ (వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్) క్రీడల్లో భాగంగా భూపాలపల్లి ఏరియా, రామగుండం -3 లను కలుపుకొని బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్ రీజనల్ మీట్ పోటీలను శనివారం సింగరేణి కృష్ణ కాలనీ గ్రౌండ్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ క్రీడలు సింగరేణి సంస్థలో ప్రతి ఒక్కరిలో ఒక సెలబ్రేషన్ లాగా నిలుస్తాయన్నారు . క్రీడలు మనందరిలో మానసిక ఉల్లాసం, సానుకూలతను



నింపుతాయని, మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ, టీమ్ వర్క్ ను వికసింపజేస్తాయన్నారు. నేటి ఆధునిక జీవన విధానంలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోసం క్రీడల పాత్ర మరింత ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. సింగరేణి సంస్థలో ప్రతి ఏడాది లాగే ఈ క్రీడలను నిర్వహించడం ఆనందకరం అని, ఉద్యోగులు చెడు వ్యసనాలకు దూరంగా వుండి, క్రీడలు రోజు వారి మన కార్యకలాపాలలో భాగం చేసుకోవాలని సూచించారు. మనం ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు, పాల్గొనే ఉద్యోగులకు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఎజిఎం వి.రవికుమార్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్ కుమార్ , స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, భూపాలపల్లి స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ పాక దేవయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ అసిస్టెంట్ జి.శ్రీనివాస్, ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి.మధుకర్ రెడ్డి , తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## పి.ఆర్.పి చెల్లింపుపై నిరసన వెల్లువ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే అధికారులు తమ పి.ఆర్.పి చెల్లింపు కోసం నిరసనలు చేపట్టారు. సింగరేణి సంస్థలో ఈ నెల 24వ తేదీ నుంచి అధికారులు రిలే నిరాహార దీక్షలు, డిసెంబర్-01 వ తేదీ నుంచి వర్క్ టు రూల్ నిరసన వ్యక్తం చేయడానికి సిఎంఒఏఐ అధికారుల సంఘం నిర్ణయించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని 08.03.2025, 17.03.2025,16.06.2025 తేదీల్లో వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం 2007-08 నుండి 2013-14 వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలతో పాటు, 2022-23, 2023-24 సంవత్సరాలకు పి.ఆర్.పి ని సకాలంలో చెల్లించాలని, 40,000 మంది ఎన్ సిడబ్ల్యుఎ ఉద్యోగులతో సమానంగా 2300 మంది ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ఉచిత విద్యుత్, ఐఐటి/ఐఐఎం ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలను మొదటి నుండి అమల్లోకి వచ్చేలా చూడాలని, కార్యనిర్వాహక పదోన్నతులు, బదిలీలను నియంత్రించే పారదర్శక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ నోటీసు లో పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్ష, డిసెంబర్-01 వ తేదీ నుంచి వర్క్ టు రూల్ అమలులో ఉంటుందని అధికారుల సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 డివిజన్ లో జీఎం నరేంద్ర సుధాకరరావు కి అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీకాంత్, జూనియర్ ట్రెజరర్ పి.మహేందర్, ఆర్జీ-2 డివిజన్ లో జిఎం బండి వెంకటయ్య కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో ఆర్జీ-2 ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఏ.రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, ఏరియా రక్షణాధికారి సంతోష్, ఐఈడీ డిజిఎం చంద్రశేఖర్, వకీల్ పల్లి మైన్స్ ఏజెంట్ నెహ్రూ, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్ , ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి సురేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**- చందుర్తి ఎస్సై జె. రమేష్**

**సూర్య, చందుర్తి**




సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశానుసారం చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు సూచన మేరకు చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో శనివారం రోజున సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో ప్రజలు జాగ్రత్త పడాలని అపరిచితుల ఫోన్ కాల్స్ ని గాని ఫోన్లో వచ్చే యాప్ లను గాని నమ్మి మోసపోవద్దని అన్నారు. సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయన్న దానిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు 1930 గాని 100 కి గాని కాల్ చేసి సమస్య పరిష్కారంలో పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువకులు పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, కోడం అమర్నాథ్,లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ విశ్వనాథుల దేవాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొప్ప దేవయ్య,నీలి రవీందర్,గుజ్జె రవీందర్,గోనె ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు స్థానిక గాంధీ చౌక్ వద్ద రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తున్న గొప్ప వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు.అప్పుల పాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి 6 గ్యారంటీలను అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయేలా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య దేవరాజు, రాగుల జగన్,వెంగళ నరసయ్య,దూడం శంకర్,గుండ్లపల్లి గౌతమ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలి

**- ఎస్సై. సిరిసిల్ల అశోక్**

**- ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో పోలీస్ కమ్యూనిటీ**

**సూర్య, ఇల్లంతకుంట**



రోజు రోజుకి పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేసేందేకే పోలీస్ కమ్యూనిటీ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ సమావేశం ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలపై,ఏదేని ఆపద వచ్చినప్పుడు డయల్ 100 వినియోగించు కోవాలన్నారు.ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కోరారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే రూ.10 వేల వరకు జరిమానావిదిస్తూ, జైలు శిక్ష పడుతుంద న్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని సూచించారు. మొబైల్ ఫోన్ పోయినట్లయితే సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోను గుర్తించవచ్చునని వివరించారు. సోషల్ మీడియా, ఫేస్బుక్ , టెలిగ్రాం, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ లలో తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఫోటోలు ఇవ్వకూడదని సూచించారు.ఇల్లంతకుంట లో ప్రతి గురువారం జరిగే వారసంత లో మొబైల్ ఫోన్లు చోరీ కి గురవుతున్నట్లు పోలీసుల దృష్టికి తీసుకురాగా, మొబైల్ ఫోన్లు ఏ విధంగా చోరీ లు చేస్తున్నారో వివరించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సైలు రాజయ్య, బాల్ రెడ్డి,హెడ్ కానిస్టేబుళ్లు రాజేందర్, కొమురయ్య, పోలీస్ కానిస్టేబుల్స్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-3 జిఎం కార్యాలయం ఎదురుగా ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు కి మెమోరాండం అంద చేశారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మెడికల్ బోర్డు, సొంత ఇంటి పథకం, అలవెన్సులపై పెర్క్స్, మారుపేర్లు, డిస్మిస్ అయిన కార్మికులకు గురించి, జూనియర్ అసిస్టెంట్, వికె, జెకె లో పర్మినెంట్ ఎంప్లాయిస్, 150 మస్టర్ల నిబంధన సర్క్యులర్ ఎత్తివేత వంటి పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి, ఓసీపీ-1 ప్రాజెక్ట్ నుండి నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రటరీ నక్క రమేష్, కే.శ్రీనివాస్, ఓసీపీ-2 ప్రాజెక్ట్ నుండి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సంపత్, సురేష్, పోచం, ఏఎల్ పి నుండి ఫిట్ సెక్రటరీ గంగాధర్, జిఎం కమిటీ మెంబర్స్, ఆర్గనైజ్ సెక్రటరీ భాస్కర్, రాజు, రంజిత్, కిరణ్, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ మెంబర్స్ నరేష్, లక్ష్మణ్, కొమురయ్య, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సుభిక్షం

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్**

**- ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు, పీర్ మహమ్మద్ ,చిలుక రమేష్, కోయిలకరి మస్తాన్, వంగల శ్రీనివాస్, అన్నారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వుదురుకోట రాజయ్య చూపు సజీవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన వుదురుకోట రాజయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులు గొప్ప నిర్ణయం తీసుకున్నారు. రాజయ్య నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి కి సమాచారం అందించారు. వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి సమన్వయంతో టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, కమాన్‌పూర్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, సానా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ వుదురుకోట రాజయ్య కుటుంబం చేసిన నేత్రదానం గొప్ప సేవ అని, మనిషి ఈ లోకాన్ని విడిచిపోయిన, తన చూపుతో ఇంకొకరి జీవితంలో వెలుగు నింపడం చాలా మానవతా విలువలతో కూడిన నిర్ణయం తీసుకొని అందరికీ ఆదర్శం నిలిచారని అన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు రాజయ్య కుటుంబ సభ్యులు లక్ష్మి, నర్సయ్య-రాధ,సంపత్-వనిత, రాణి, సతీష్, బంధువులకు ధన్యవాదాలు తెలుపుతూ నేత్రదానం పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కలవచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**సూర్య, కోరుట్ల**

ఐలాపూర్ నుండి కోరుట్ల పట్టణానికి గంజాయి అమ్ముటకు వస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో, ఇద్దరు వీఆర్ఏల సమక్షంలో కోరుట్లలోని ఐలాపూర్ రోడ్ లో వాహన తనిఖీలు నిర్వహించుచుండగా, అట్టి వాహన తనిఖీలు భాగంగా ఐలాపూర్ గ్రామానికి చెందిన నల్ల విశాల్ అనే వ్యక్తి స్కూటీపై కోరుట్ల పట్టణానికి వెళుతుండగా అట్టి వ్యక్తిని ఆపి అతని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 100 గ్రాముల గంజాయి దొరికింది. అట్టి వ్యక్తి అయినా నల్ల విశాల్ ను ఇద్దరు వీఆర్ఏల సమక్షంలో అదుపులోకి తీసుకొని అతని వాహనంలో దొరికిన 100 గ్రాముల గంజాయిని, అతని వాహనమైన స్కూటీని పంచుల సమక్షంలో సీజ్ చేయనైనది. ఇట్టి నల్ల విశాల్, అతనికి గంజాయి అమ్మిన పరారీలో ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు.

# ప్రజాసమస్యలపై పట్టింపులేని పెద్దపల్లి ఎమ్మెల్యే

**- రైల్వేఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల్లో జాప్యం.. - కేంద్రప్రభుత్వం రూ.130 కోట్లిచ్చిన పూర్తిచేయరా..**

**-సర్వీసురోడ్డు వేయాలని బిజెపి శ్రేణుల భారీ ధర్నా..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రైల్వేఓవర్ బ్రిడ్జీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.130కోట్లు మంజూరు చేసినా స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల పనులు పూర్తికావడం లేదని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మున్సిపల్, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ శనివారం కూనారం రోడ్డులోని ఆర్వోబి వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, పెద్దపల్లి నుండి కాల్వశ్రీ రాంపూర్ మీదుగా వరంగల్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తొమ్మిదేళ్ళ క్రితం కేంద్రప్రభుత్వం రైల్వేఓవర్ బ్రిడ్జీ నిర్మాణానికి అంగీకరించి నిధులు మజూరు చేసిందని తెలిపారు. ముందుగా రూ.70కోట్లు ఆతర్వాత రూ.90కోట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని, అనంతరం వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయర



మణారావు పనితీరు కూడా అలాగే ఉందని ఆరోపించారు. ఎమ్మెల్యే అసమర్థత కారణంగా పనులు నెమ్మదిగా సాగుతున్నాయన్న వారు, సర్వీస్ రోడ్లపై శ్రద్ధ కనబరచకపోవడం వల్ల గుంతలు ఏర్పడి దుమ్మూధూళితో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధి పనుల పై చిత్తశుద్ధి లేనికారణంగా ఎక్కడిపనులు అక్కడే నిలిచిపోయాయని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కల్పించుకొని సర్వీసురోడ్డు పనులను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిజెపి సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు, తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు చిలివేరి సంపత్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఒల్లె తిరుపతి, రాజాం మహంతకృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఆడెపు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ, మండల ప్రధానకార్యదర్శిలు గుడ్ల సతీష్, బోలవేన సురేందర్, దాసరి కృష్ణ, ఉపాధ్యక్షులు శివయ్యగౌడ్, సబ్బు మల్లయ్య, కార్యదర్శులు పోగుల రాజు, మహేష్, కోశాధికారి గాదసి సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, కందుల సదయ్య, వీరేష్ గౌడ్, శ్రీనివాస్ పడాల, శ్రీను, బర్రె సదానందం, సదయ్య, బండ శ్రీనివాస్, మధుకరణ్, అంజి, మహేష్, వెంకటేష్, హరీష్, రవి, ఉదయ్, చంటి, మహేష్, రాజేందర్, సురేష్, సంతోష్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం, ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పెద్దపల్లి పట్టణం, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి జండా వద్ద మస్రత్ ఆద్వర్యంలో అల్పాహారం, బూతగడ్డ సంపత్ ఆద్వర్యంలో అన్నదానం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ ఆద్వర్యంలో స్ఫూర్తి దివ్యాంగుల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు జడల రాజు ఆద్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కళబోయిన మహేందర్, మండల సత్యనారాయణ రెడ్డి ఆద్వర్యంలో అన్నదానం చేశారు. భూషణవేన సురేష్ గౌడ్, సందనవేణ రాజేందర్ యాదవ్, కోట శ్రీనివాస్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, దొడ్డుపల్లి జగదీష్,పొగల శ్రీకాంత్, సుదంళ్ల అంబ్రెష్, గంగుల వెంకటేష్, మసూద్, దాడి స్వామి, ముత్యాలు అనిల్, కర్ర నరేష్, గన్నమనేని తిరుపతి రావు, కొమ్మి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లిలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎంచర్ల తిరుమలేష్, పేర్క ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎలబోతారం శంకర్, సుకుర్, దబ్బేట అనిల్, చాట్ల నరేష్, చెరుకు విద్యాసాగర్ రెడ్డి, కెక్కర్ల సతీష్, కలవేన సంపత్, బైరి సతీష్, సంతోష్, సీపీఐ నాయకుడు లెనిన్ పాల్గొన్నారు. పెద్దకల్వలలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పెగడ రమేష్, అడిచర్ల రమేష్, ఆర్కుటి సంతోష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి నిరణతరం కృషి చేస్తున్నది సీఎం రేవంత్

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు ఉదయం స్థానిక హనుమాన్ దేవాలయం లో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కట్ చేసి,సీట్లు పంపిణీ చేసారు.అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా శ్రమించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండడం హర్షనీయమని, రాష్ట్ర భవిష్యత్తు ప్రపంచంలోనే గొప్ప స్థాయిలో తీసుకురావడానికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని వాటి వలన ప్రజల్లో



అద్భుతమైన మార్పుతో పాటు సంక్షేమం సౌలభ్యం హక్కుల రక్షణ జరుగుతుందని వారు అన్నారు.అనంతరం ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంట్ బిల్లు తదితర ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లో అవగాహన ఉండాలని వారు సూచించారుఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,పట్టణ సీనియర్ నాయకులు ఎద్దండి భూమరెడ్డి,బాపురపు నరసయ్య,కటిపెల్లి రాంరెడ్డి, బత్తిని భూమయ్య, అత్తినేని గంగారెడ్డి,బొంగిని భూమగౌడ్ ,గడ్డం గంగిరెడ్డి, చింతలపెల్లి గంగారెడ్డి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, నాగిరెడ్డి తిరుపతి,రాజరెడ్డి,నాగేష్ కొమురయ్య,కసావేని రాజేష్,కట్ల నర్సయ్య,తలారి రాజేష్, కుశనపెల్లి అశోక్ ,ఏలేటి రాజేందర్,శ్రీకాంత్ ,ఏనుగంటి రవి,మల్లయ్య,గుండేటి ఆనందం, రాజేందర్, కడకుంట్ల నరేష్,ఎల్లేష్,దువ్వాక రాజరెడ్డి,నాగుల మహేష్,ఆఫీజ్ ,బత్తిని నాగరాజు,రాకేష్ నాయక్ ,సాగర్,సంతోష్,పోతు శ్రీను, రాజీవ్,సందేల గణేష్,బొదాసు జలపతి,బొద్దుల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు మృతి

**- గోపాల్ రావు పేటలో విషాద ఘటన**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన కొలిపాక విజయ్ 25 అనే యువకుడు తన నూతనఇంటి నిర్మాణ పనులను పరిశీలించుటకు శుక్రవారం రాత్రి తన ఇంటి వద్దకు వెళ్లి రెండవ అంతస్తు నుండి కిందకు దిగుతున్న క్రమంలో కాలుజారి ప్రమాదవశాత్తు రెండవ అంతస్తు నుండి మొదటి అంతస్తుపై పడిపోయాడు.ఈ ప్రమాదంలో అతని తలకురెండు కాళ్ల బొటన వేళ్లకుఎడమ కంటే బొక్కకు కుడి చేతి మట్టపై తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో వెంటనేఎడమ చెవి నుండి రక్తస్రావం కాగా కరీంనగర్ లోనే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్లు పరీక్షించిన అనంతరం అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడి సోదరుడు కొలిపాక ఉపేందర్ పోలీసు స్టేషన్‌లో మేరకు ఎస్సై కె.రాజు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అంకితభావంతో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు

**- క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీ వీరావు, క్లబ్ కోశాధికారి కొప్పుల శ్రీపాద రావు ,డైరెక్టర్ దుబ్బాక సత్య రెడ్డి ల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గుర్తించబడిన రోగులను ఆపరేషన్ కోసం పంపించగా వారు విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేసుకుని శనివారం తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని, ఈ కంటి వైద్య శిబిరం ద్వారా అనేకమంది ప్రజలకు మళ్లీ వెలుగునిచ్చే అవకాశం దక్కడం మాకు ఆనందం అని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం మరిన్ని వైద్య శిబిరాలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు బ్రెడ్ ప్యాకె ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కో-ఆర్డినేటర్ మోలుమూరి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన వేలుకల్లో మంత్రి పొన్నం

**సూర్య కరీంనగర్**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎలక్షన్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,డైరెక్టర్లు, మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ

**ఎండపల్లి సూర్య**

ఎండపల్లి మండలం గోడీసెలపేట గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఆలయంలోని హుండీతో పాటు సీసీ కెమెరాను ఎత్తుకెళ్లారు, ఆలయంలో చోరీకి పాల్పడిన ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఆటో- బైక్ ఢీ.. ఒకరు మృతి

**- పలువురికి తీవ్రగాయాలు**

**12 సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం కొదురుపాక- జగ్గారావుపల్లి గ్రామాల మధ్య శనివారం సాయంత్రం రోడ్డుప్రమాదం జరిగింది. కొదురుపాక నుంచి ప్రయాణికులతో జగ్గారావుపల్లి వైపు వస్తున్న ఆటోను బైక్ ఢీ కొట్టింది. దీంతో ఆటో బోల్తా పడగా.. నుకలమర్రికి చెందిన దేవయ్య(60)మృతి చెందారు. బైకర్తో పాటు ఆటోలోని పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.. సంఘటన స్థలానికి ఎస్సై రమాకాంత్ చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్థానికులకే గదులు అద్దెకు ఇవ్వాలని విజ్ఞప్తి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పట్టణంలో వ్యాపార సముదాయాలు, వ్యక్తిగత గదులను స్థానికులకే అద్దెకు ఇవ్వాలని భవన ఓనర్లను మార్వాడీ గో బ్యాక్ జెఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ పోలం సతీష్ యాదవ్, కో కన్వీనర్ కళ్ళేపల్లి రవి కోరారు. ఈ మేరకు పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాడూరి వినోద్ కు శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. పెద్దపల్లిలో మార్వాడీలకు ఇచ్చిన గదులను వాపస్ తీసుకుని స్థానికులకు ఇవ్వాలని కోరారు.

## జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి మెంబర్ గా కాయితి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టనానికి చెందిన కాయితి శంకర్ జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి.మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు. శనివారం చొప్పదండి నవోదయ విద్యాలయం లో పేరెంట్స్ టీచర్స్ జనరల్ బాడి సమావేశం ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశంలో పేరెంట్స్ రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను పిసిసి మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తనపై నమ్మకంతో విద్యాలయ పి.టి.సి మెంబర్ గా ఎన్నుకున్నందుకు పేరెంట్స్ కు ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు.విద్యాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానని కాయితి శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పేరెంట్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నిషేధత గుడుంబా పట్టివేత

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం వట్టెంల వద్ద రూరల్ ఎస్ఐ వెంక ట్రాజం ఆధ్వర్యంలో శనివారం వాహన తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో నమిలి గుండుపల్లి గ్రామా నికి చెందిన పల్లెపు మల్లేశం వద్ద నిషేధిత 3 లీటర్ ల గుడుంబా పట్టుబడింది.

# రామడుగులో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య రామడుగు**

రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా (తాజా మాజీ) ఎంపీపీ రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ జడ్పిటిసి స్థాయి నుండి 17 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షాల నుండి ఎదురైన ఎన్నో అనుభవాలను ఎన్నో దిక్కారాలను ఎదిరించి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన జననేత రేవంత్ రెడ్డి అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల జీవితాలు చదువు ద్వారా మాత్రమే మారుతాయి అని నమ్మి పేదవారికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలి అని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రభుత్వ బడుల దశ దిశను మార్చే విధంగా చర్యలు తీసుకోవడం వారి విజన్ ఏంటో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. హైడ్రాతో అక్రమార్కుల



గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు కబ్జా అంటేనే భయపడేలా చేశాడు అన్నారు. పేదల కోసం ఆరోగ్యశ్రీ సేవలను 5లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం గర్వకారణం అన్నారు. మహిళా మణులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజల అండతో మరో 10 ఏళ్లు మీరే ముఖ్యమంత్రిగా ఉంటారు అన్నారు. కేక్ కటింగ్ అనంతరం కోలరమేష్ మాట్లాడుతూఆరోగ్యశ్రీ మహిళలకు అందిస్తున్న పథకాలు బీసీలకు న్యాయం జరగాలని ఉద్దేశంతో వారు పడుతున్న తపన అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవెని తిరుపతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురాం గౌడ్ బాలగౌడ్ చంద్రారెడ్డి నరసయ్య హనుమంతు శీను ఆసిఫ్ లక్ష్మణ్ రాయలింగు పోచయ్య అంజయ్య లేఖ రాజు మారుతి అశోక్ భువన్ వెంకటేష్ అజయ్ మధు స్వామి వేణు మనీష్ వర్ధన్ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "ఆశ్రమ నిర్వాకుడే" అంతిమ" సంస్కారాలు"

**- నేటి వరకు 11 మంది అనాధ వృద్ధులకు అంతిమ సంస్కారాలు.**

**- స్పందన ఆశ్రమ నిర్వాహకులు - మంచి కట్ల శ్రీనివాస్**

**సూర్య రామడుగు**

ఎందరో అనాధ వృద్ధులకు కన్నకొడుకై ఆలన పాలన చూసుకుంటున్న స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్.. జగిత్యాల వాస్తవ్యురాలు కంది అనసూయ అనే వృద్ధురాలికినా అన్న వారు ఎవరూ లేక సొంత ఇల్లు లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాల నుంచి స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమంలో నివాసం నివసిస్తుంది. కాగా అనారోగ్యం కారణంగా శనివారం ఉదయం హఠాత్తుగా అనసూయ మృతి చెందింది. దీంతో వెంటనే ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ స్పందించి మృతి చెందిన అనసూయ అనే వృద్ధురాలి చితికి నిప్పు పెట్టిఅంతిమ సంస్కారాలు ఘనంగా నిర్వహించారు. మృతి చెందిన ఈ వృద్ధురాలికి సోదరులు ఉన్నప్పటికీ సమాచారం అందించిన కనీసం చివరి చూపుకు కూడా రాకపోవడంసమాజంలో మానవతా విలువలు తగ్గిపోతున్నాయని అనడానికి ఈ ఘటనే నిదర్శనం..ఆశ్రమ నిర్వాహకులు మంచి కట్లశ్రీనివాస్ నేటి వరకు 11 మంది మృతి చెందిన వృద్ధులకు అంతిమ సంస్కారాలు నిర్వహించి శభాష్ అనిపించుకుంటున్నారు. కన్న కుమార్తెలు కుమారులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులను కనీసం వారిని సాకేందుకు ముందుకు రాకపోవడంతో అటువంటి వృద్ధులను చేరదీసి ఆలనా పాలనా చూసి చివరికి అంతిమ సంస్కారాలను కూడా ఘనంగా ఆయనే నిర్వహించి ప్రస్తుత సమాజంలో మానవతా విలువలను కాపాడుతున్నారు.

## గోపాల్రావుపేటలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో శనివారం తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పిండి సత్యం రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**సూర్య కోరుట్ల**

ఐలాపూర్ నుండి కోరుట్ల పట్టణానికి గంజాయి అమ్ముటకు వస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో, ఇద్దరు వీఆర్ఏల సమక్షంలో కోరుట్లలోని ఐలాపూర్ రోడ్ లో వాహన తనిఖీలు నిర్వహించుచుండగా, అట్టి వాహన తనిఖీలు భాగంగా ఐలాపూర్ గ్రామానికి చెందిన నల్ల విశాల్ అనే వ్యక్తి స్కూటీపై కోరుట్ల పట్టణానికి వెళుతుండగా అట్టి వ్యక్తిని ఆపి అతని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 100 గ్రాముల గంజాయి దొరికింది. అట్టి వ్యక్తి అయినా నల్ల విశాల్ ను ఇద్దరు వీఆర్ఏల సమక్షంలో అదుపులోకి తీసుకొని అతని వాహనంలో దొరికిన 100 గ్రాముల గంజాయిని, అతని వాహనమైన స్కూటీని పంచుల సమక్షంలో సీజ్ చేయనైనది. ఇట్టి నల్ల విశాల్, అతనికి గంజాయ్ అమ్మిన పరారీలో ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు.

## కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఎదురుగా ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు కి మెమొరాండం అంద చేశారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మెడికల్ బోర్డు, సొంత ఇంటి పథకం, అలవెన్సుపై పెర్క్స్, మారుపేర్లు, డిస్మిస్ అయిన కార్మికులకు గురించి, జూనియర్ అసిస్టెంట్, వికె, జెకె లో పర్మినెంట్ ఎంప్లాయిస్, 150 మాస్టర్ల నిబంధన సర్క్యులర్ ఎత్తివేత వంటి పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి, ఓసీపీ-1 ప్రాజెక్ట్ నుండి నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రటరీ నక్క రమేష్, కే.శ్రీనివాస్, ఓసీపీ-2 ప్రాజెక్ట్ నుండి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సంపత్, సురేష్, పోచం, ఏఎల్ పి నుండి ఫిట్ సెక్రటరీ గంగాధర్, జీఎం కమిటీ మెంబర్స్, ఆర్గనైజ్ సెక్రటరీ భాస్కర్, రాజు, రంజిత్, కిరణ్, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ మెంబర్స్ నరేష్, లక్ష్మణ్, కొమురయ్య, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సుభిక్షం

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్**

**- ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు, పీర్ మహమ్మద్ ,చిలుక రమేష్, కోయిలకరి మస్తాన్, వంగల శ్రీనివాస్, అన్నారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వుదురుకోట రాజయ్య చూపు సజీవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన వుదురుకోట రాజయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులు గొప్ప నిర్ణయం తీసుకున్నారు. రాజయ్య నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి కి సమాచారం అందించారు. వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి సమన్వయంతో టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, కమాన్‌పూర్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, సానా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ వుదురుకోట రాజయ్య కుటుంబం చేసిన నేత్రదానం గొప్ప సేవ అని, మనిషి ఈ లోకాన్ని విడిచిపోయిన, తన చూపుతో ఇంకొకరి జీవితంలో వెలుగు నింపడం చాలా మానవతా విలువలతో కూడిన నిర్ణయం తీసుకొని అందరికీ ఆదర్శం నిలిచారని అన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు రాజయ్య కుటుంబ సభ్యులు లక్ష్మి, నర్సయ్య-రాధ,సంపత్-వనిత, రాణి, సతీష్, బంధువులకు ధన్యవాదాలు తెలుపుతూ నేత్రదానం పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కోరారు.



## ఘనంగా జననేతల జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జననేతలు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేయగా మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్యలు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణారావు గెలుపొందిన తర్వాత నియోజకవర్గానికి 1200 కోట్ల పైగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఘనత ఎమ్మెల్యే విజయ రమణారావుకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజల కోసం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోకి రెండవసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే అన్నారు. ఇరువురు జగన్ నేతలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య , నాయకులు పొన్నమనేని దేవేందర్ రావు, డొంకెన మొగిలి, మాదాసి సతీష్ , బంగారు రమేష్, పొట్యాల మొండయ్య,పోశాల సదానందం గౌడ్,కొత్తూరి మొండయ్య, సొన్నాయి టెంకం శివరామకృష్ణ, అల్లం దేవేందర్, ఓరుగంటి కొమురయ్య, సాధనవేన కొమురయ్య, మొగిలి సదానందం, ఆటికం శంకరయ్య, ఆరెల్లి రమేష్ , నేదురు రమేష్, చీర ఓదెలు, రానవేన రవి,పోలసాని సునీల్ రావు గాజనవేన అశోక్, అనుముల రాంప్రసాద్, శ్రీపతి రాజకుమార్ ,బొడ్డుపల్లి సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**సూర్య ధర్మారం**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పెర్కపల్లి గ్రామంలో శుక్రవారం నాడు మాట్టే తిరుపతి. ఈర్ల మల్లయ్య.అచ్చేరాజయ్య. చెంద్రయ్య . గద్దల కానుకయ్య. గార్లకు చెందిన దాదాపు 200 గొర్రెలు విషాహారం తిని అస్వస్థకు గురికగా అందులోనుండి 42 గొర్రెలు మరణించాయి .గొర్రెల పెంపకం దారులను శెనివారం నాడు బీఆర్ఎస్ మండల నాయకులు పరామర్శించారు. గత రెండు రోజుల నుంచి ఇప్పటికే 36 గొర్రెలు మృతిచెందగా, తాజాగా శనివారం మరో ఆరు గొర్రెలు మరణించగా మూగజీవాల మరణం సంఖ్య 42 కు చేరింది. మూగజీవాల మరణం పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిహారం అందించడానికి తనవంతు కృషి చేస్తానని ఈశ్వర్ పెంపకం దారులకు భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, పలువురు డైరెక్టర్లు దీటీ శ్రీనివాస్, భారత స్వామి సాయిరి కుమార్ , మోర కొమురయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ,గుర్రం మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ గుడూరి లక్ష్మణ్. నాయకులు ఎం. శంకరయ్య, ఎగ్గేలా స్వామి, దేవి రమణ, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, కళ్లెం హనుమంత రెడ్డి, నాడెం శ్రీనివాస్, అడువాల రవి, బండారి శ్రీనివాస్, మెన్నేని రాంబాబు, ఎండి రఫీ, అజ్మీర మల్లేశం, మంద శ్రీనివాస్, సత్తనవేణి సదయ్య,అచ్చె రాకేష్, విజ్జగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

